


# మనం
## కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల-పెద్దపల్లి-ఆసిఫాబాద్-మంచిర్యాల

మంగళవారం | 23 | జూన్ | 2026 | పేజీలు 12 | www.manamepaper.com




# మెగా లోక్ అదాలత్‌లో
# 6,545 కేసుల పరిష్కారం

**రూ.73 లక్షలకు పైగా బాధితులకు అందజేత.. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరిగిన జాతీయ మెగా లోక్ అదాలత్లో మొత్తం 6,545 కేసులు పరిష్కారమైనట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. పరిష్కారమైన కేసులలో ఐపిసి, ఈ-పెట్టి, డ్రంకెన్ డ్రైవ్ కేసులు ఉన్నాయని, అలాగే 83 సైబర్ నేర కేసుల్లో బాధితులకు రూ.73,67,714 తిరిగి అందజేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ... జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా పెట్టి కేసులు, ట్రాఫిక్, ఎక్సైజ్, డ్రంక్ అండ్ డ్రైవ్ తదితర స్వల్ప చట్టపరమైన కేసులు వేగంగా పరిష్కరించబడినట్లు తెలిపారు. పెండింగ్ కేసుల పరిష్కారంతో ప్రజలకు సమయం, ధనం ఆదా అయ్యాయని, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కేసుల పరిష్కారానికి సహకరించారన్నారు.

**గోదావరిఖని, జూన్ 22 (మనం న్యూస్) :** పోలీస్ స్టేషన్ల అధికారులు, సిబ్బంది సమన్వయంతో ఈ విజయవంతమైన ఫలితాలు సాధ్యమయ్యాయని, గత 15 రోజులుగా రామగుండం పోలీస్ కమిషనరేట్ అధికారులు, కోర్ట్ సిబ్బంది కేసుల్లో ఉన్న పక్షాలను కలిసి, రాజీ మార్గమే ఉత్తమ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం పొందవచ్చని అవగాహన కల్పించడంతో నిర్దేశించిన లక్ష్యానికి మించి కేసులు పరిష్కరించగలిగామని తెలిపారు. ప్రతిరోజూ పర్యవేక్షణ నిర్వహించిన అధికారులు, కృషి చేసిన సిబ్బందికి త్వరలో రివార్డులు అందజేస్తామని, అలాగే, కమిషనరేట్‌లో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ జాతీయ మెగా లోక్ అదాలత్ విజయవంతానికి కృషి చేసిన రెండు జోన్ల ప్రధాన న్యాయమూర్తులు, జిల్లా న్యాయ సేవా సంస్థలకు పోలీస్ శాఖ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రతిరోజూ శాంతిభద్రతల పరిరక్షణతో పాటు కోర్ట్ విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ లోక్ అదాలత్ విజయవంతానికి కృషి చేసిన అధికారులు, సిబ్బందిని సిపి ప్రత్యేకంగా అభినందించారు.

# నకిలీ విత్తనాలపై నిఘా పెట్టాలి

రైతులకు, వినియోగదారులకు ఎలాంటి అంతరాయాలు లేకుండా చూసుకోవాలి

ఈదురుగాలుల పట్ల విద్యుత్ శాఖ వారు అప్రమత్తంగా ఉండాలి..

రైతన్నలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు, విత్తనాలు సరఫరా చేయాలి

ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలోని విద్యుత్ శాఖ అధికారులతో మరియు జిల్లా సహకార అధికారి అలాగే ప్రాథమిక సహకార సంఘాల కార్యదర్శులతో వానాకాలం సీజన్ పట్ల ముందస్తుగా సమీక్షా సమావేశం నిర్వహించారు ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు.



వివరాలు 2లో..



# లక్ష్యంతో కూడిన ప్రణాళికలు రూపొందించి ఉత్తమ ఫలితాలు సాధించాలి

ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి సిక్తా పట్నాయక్ సమీక్ష

జిల్లాలోని పాఠశాలలు, ఆరోగ్య కేంద్రం, ఇందిరమ్మ ఇళ్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన ప్రత్యేక కార్యదర్శి

రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి సిక్తా పట్నాయక్

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యక్రమం అమలు పై ప్రభుత్వం నియమించిన ప్రత్యేక అధికారి రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి, సిక్తా పట్నాయక్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి సోమవారం జగిత్యాల జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి, సిక్తా పట్నాయక్ పాఠశాలలో విద్యా ప్రమాణాలు, విద్యార్థుల హాజరు, బోధన విధానాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలుపై జిల్లా విద్యాశాఖాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.

2



## నకిలీ విత్తనాలపై నిఘా పెట్టాలి

పెద్దపల్లి జూన్ 22 (మనం ప్రతినిధి) : ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ విప్ విజయరమణ రావు మాట్లాడుతూ.. వానాకాలన్నీ దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ శాఖ అధికారులు మరియు విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే విజయరమణ రావు సూచించారు. నియోజకవర్గంలో అవసరమైన కొత్త విద్యుత్ సబ్ స్టేషన్లను గుర్తించి వాటికి అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అలాగే వానకాలంలో ఈదురు గాలుల ప్రభావం ఎక్కువగా ఉంటాయని వాటిని దృష్టిలో ఉంచుకొని రైతులకు, వినియోగదారులకు ఎలాంటి అంతరాయాలు లేకుండా చూసుకోవాలి తెలిపారు. పెద్దపల్లి ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా నూతనంగా నిర్మాణం చేపడుతున్న బైపాస్ రోడ్డు లో అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి వాటిని సురక్షితమైన, అనువైన ప్రదేశాల్లోకి మార్చాలని విద్యుత్ అధికారులను ఆదేశించడం జరిగింది. క్షేత్రస్థాయిలో విద్యుత్ శాఖ సిబ్బంది అందుబాటులో ఉండాలని నియోజకవర్గంలో ఎలెక్ట్రిక్ శాఖకు సంబంధించిన అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచనలు చేశారు. వానాకాలం సీజన్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎరువులు మరియు విత్తనాలు సరఫరా చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు ప్రభుత్వ విప్ విజయరమణ రావు సూచనలు చేశారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యదర్శులు అందరూ ముందస్తు ప్రణాళికలతో వ్యవహరించి రైతన్నలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. మార్కెట్లో నకిలీ విత్తనాలపై నిఘా ఉంచి వాటి అమ్మకాల పట్ల అప్రమత్తంగా ఉంటూ ఎ ఒక్క రైతు కూడా నకిలీ విత్తనాల బారిన పడకుండా చూసుకోవాలని ఆదేశించారు. విత్తనాలు అనేవి నిబంధనలకు అనుగుణంగా సజావుగా అమ్మకాలు సాగేలా చర్యలు తీసుకోవాలని అలాగే రైతులు కేంద్రాల వద్ద ఇబ్బంది పడకుండా డిజిటల్ ఎంట్రీలు, స్టాక్ వివరాలు ఎప్పటికప్పుడు పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ఎరువుల నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని డిసివో శ్రీమాల కి విజయరమణ రావు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల, విద్యుత్ శాఖ ఎస్.ఈ గంగాధర్ డి.ఈ రాజబ్రహ్మ చారి, , ఎ.ఈ లు, ఎ.డి.ఈ లు, పాక్స్ కార్యదర్శులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలు జీవితాన్ని నాశనం చేస్తాయి

**యువత చదువుపై ఏకగ్రత పెంచుకోవాలి...**

**హుజురాబాద్ ఏసిపి మాధవి...**




హుజురాబాద్, జూన్ 22 (మనం న్యూస్): మత్తు పదార్థాలు జీవితాన్ని నాశనం చేస్తాయని హుజురాబాద్ ఏసిపి మాధవి అన్నారు. కరీంనగర్ జిల్లా సిపి గౌస్ ఆలం ఆదేశాల మేరకు సోమవారం హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన మత్తు పదార్థాల అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ఎన్నో ఆశలు పెట్టుకొని చదివిస్తారని వారి ఆశయాలకు అనుగుణంగా చదివి ప్రయోజకులు కావాలని అన్నారు. మత్తు పదార్థాల వాడకం వల్ల సంఘ విద్రోహ చర్యలకు పాల్పడే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రతి విద్యార్థి తమ జీవితంలో ఒక గొప్ప ఆశయాన్ని ఏర్పాటు చేసుకొని దానికి అనుగుణంగా చదవాలని సూచించారు. విద్యార్థులు చదువుపై ఏకాగ్రత పెంచుకోవాలని అన్నారు. విద్యార్థులు చదువుకునే విద్యాసంస్థల వద్ద పరిసర ప్రాంతాల్లో మత్తు పదార్థాలు వాడకం కనిపిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని అన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండి చదువుకు దగ్గరగా ఉంటే వృద్ధిలోకి వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ కరుణాకర్ తో పాటు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లక్ష్యంతో కూడిన ప్రణాళికలు రూపొందించి ఉత్తమ ఫలితాలు సాధించాలి

జగిత్యాల. జూన్ 22 (మనం న్యూస్) : పూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని పదవ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమైన రాబోయే పరీక్షల కోసం ఇప్పటి నుంచే లక్ష్యంతో కూడిన ప్రణాళిక రూపొందించుకుని కష్టపడి చదవాలని సూచించారు. ప్రతి విద్యార్థి తన భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పట్టుదలతో శ్రమించి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు పూర్తిగా అందాయా అని ఆరా తీశారు. అలాగే మధ్యాహ్న భోజన పథకం అమలు, కోడిగుడ్ల సరఫరా, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాల గురించి నేరుగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల హాజరు, బోధన నిర్వహణపై ప్రధానోపాధ్యాయులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్న ఆమె, గత సంవత్సర ఎస్ఎస్సి ఫలితాల పై జిల్లా విద్యాశాఖాధికారి నుండి సమాచారం సేకరించారు. అనంతరం పాఠశాలలోని డైనింగ్ హాల్, మధ్యాహ్న భోజన వంటశాలను పరిశీలించారు. ఎం.డీ.ఎం నిర్వాహకులతో మాట్లాడి ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారమే విద్యార్థులకు భోజనం అందించాలని, పరిశుభ్రత ప్రమాణాలు పాటిస్తూ ఎలాంటి లోపాలకు తావులేకుండా నిర్వహణ చేపట్టాలని సూచించారు. పాఠశాల పరిసరాల్లో కిచెన్ గార్డెన్ను సక్రమంగా నిర్వహించాలని సూచించిన ఆమె, మధ్యాహ్న భోజన పథక నిర్వహణలో ఎల్పీజీ గ్యాస్ వినియోగంపై కూడా వివరాలు తెలుసుకున్నారు. చివరగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యను జీవితం లో అత్యంత విలువైన సంపదగా భావించి క్రమశిక్షణ తో చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్‌తో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. అనంతరం కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత, వైద్య సిబ్బంది పనితీరు, ఆరోగ్య కేంద్రంలో ఉన్న సౌకర్యాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు కొనసాగించాలని సూచించారు. తదుపరి మల్యాల మండలం సర్వాపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న మరియు పూర్తయిన ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి ఇళ్ల నిర్మాణ పురోగతి, ప్రభుత్వం అందిస్తున్న 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం గురించి వివరాలు తెలుసుకున్నారు. పూర్తయిన ఇళ్లను సందర్శించి పరిశీలించి, ఇళ్లు ఎంతో నాణ్యంగా మరియు ఆకర్షణీయంగా నిర్మించబడినట్లు అభినందించారు. అలాగే నిర్మాణంలో ఉన్న ఇళ్ల పనులను కూడా నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి సొంతింటి కల సాకారం అవుతుందని పేర్కొన్నారు.


ఈ కార్యక్రమంలో కొడిమ్యాల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి, పూడూరు సర్పంచ్ కడారి మల్లేశం, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జిల్లా విద్యాశాఖాధికారి కె. రాము, డిపిఓ మదన్మోహన్, డి ఎం హెచ్ ఓ సుజాత, తహసీల్దార్ లు డి. నరేష్, శ్రీనివాస్, ఎంపీడీవోలు ఈ స్వరూప, స్వాతి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పరమేశ్వరి, టి డి ఓ డాక్టర్ నరేష్, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే ప్రజావాణి : కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల, జూన్ 22(మనం ప్రతినిధి ) : సమస్యల పరిష్కారానికే ప్రజావాణి నిర్వహిస్తున్నామని కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి.. ప్రజల నుంచి కలెక్టర్ అర్జీలు స్వీకరించి.. పరిష్కారానికి ఆదేశించారు. మొత్తం 159 అర్జీలు రాగా, సంబంధిత అధికారులకు అందజేశారు.

**సద్వినియోగం చేసుకోవాలి**

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం తోపాటు సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవో కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. స్థానిక ప్రజలు తమ అర్జీలు అందించాలని సూచించారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖితారెడ్డి, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.



## విమర్శలకు..చేసిన అభివృద్ధి పనులతో సమాధానం చెప్తా

**-ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

రాయికల్, జూన్ 22(మనం న్యూస్) : విమర్శలకు.. చేసిన అభివృద్ధి పనులతో సమాధానం చెప్తా అని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ మండలం బషీర్ పల్లి చింతలూరు గ్రామంలో 68 లక్షలతో చేపట్టిన రోడ్డు పనులను ఎమ్మెల్యే పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాయికల్ మండలానికి హామ్ స్కీమ్ లో నూతన రోడ్లు మంజూరు అయ్యాయని,వీటి పనులు త్వరలో ప్రారంభం అవుతాయని అన్నారు. అనంతరం చింతలూరు గ్రామానికి చెందిన దండ్ల వెంకమ్మ పేద్దులు , మంగ్య నాయక్ తండా కి చెందిన భూక్యా కవిత గంగాధర్, అల్లీపూర్ గ్రామానికి చెందిన మందుల సంధ్య – రవి, ఎదుల మల్లేశ్వరి – రాజు. బాసవేణి లక్ష్మి – మోహన్ ల ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమానికి చీర కానుకగా అందజేసి శు భాకాంక్షలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి,సర్పంచ్ లు రమేష్ ,తిరుపతి , అంబారీ గౌతమి వెంకటరెడ్డి , మాజీ సర్పంచులు రాజు, అనుపురం శ్రీనివాస్, మోహన్ రావు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారుల విద్యారంభానికి శుభారంభం

### -ఘనపూర్ ఎంపీయూపీఎస్‌లో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహణ



నెన్నెల, జూన్ 22 (మనం న్యూస్):నెన్నెల మండలంలోని ఘనపూర్ గ్రామ ఎంపీయూపీఎస్ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) చంద్రశేఖర్ మరియు గ్రామ సర్పంచ్ గన్న సతీష్ హాజరై చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎంఈఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ, అక్షరాభ్యాసం ప్రతి విద్యార్థి జీవితంలో ఒక కీలకమైన ఘట్టమని, చిన్ననాటి నుంచే విద్యపై ఆసక్తి పెంపొందితే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ గన్న సతీష్ మాట్లాడుతూ, పిల్లల భవిష్యత్తుకు విద్యే బలమైన పునాదని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపిస్తూ వారి చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. గ్రామ అభివృద్ధితో పాటు విద్యాభివృద్ధికి కూడా తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దేవరకొండ రజిత శ్రీనివాస్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ యువకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. చిన్నారులకు పలకలపై తొలి అక్షరాలు దిద్దించి విద్యాభ్యాసాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి చదువులో రాణించి ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే మున్సిపాలిటీ లక్ష్యం చైర్మన్ : వోడ్నాల శ్రీనివాస్



మంథని జూన్22 (మనం న్యూస్) మంథని పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే మున్సిపాలిటీ లక్ష్యమని మంథని మున్సిపాలిటీ చైర్మన్ వోడ్నాల.శ్రీనివాస్ అన్నారు అన్నారు. సోమవారం బోయింగ్ ఇండియా,సులబ్ ఇంటర్ నేషన్,సీత రామ సేవ సదన్ సౌజన్యంతో బొక్కల వాగు కట్టపై నిర్మించిన ఆధునిక సులబ్ టాయిలెట్ కాంప్లెక్స్‌ను మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్,పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ, పట్టణంలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తున్నమన్నారు. బొక్కల వాగు కట్ట ప్రాంతంలో ఉన్న మార్కెట్ వ్యాపారులు, స్థానిక ప్రజలు సందర్శకులకు ఈ టాయిలెట్ కాంప్లెక్స్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆధునిక ప్రమాణాలతో ఈ మోడల్ సులబ్ టాయిలెట్ కాంప్లెక్స్‌ను నిర్మించినట్లు పేర్కొన్నారు. దీనిని వినియోగించే ప్రజలు కూడా పరిశుభ్రతను పాటిస్తూ నిర్వహణ సిబ్బందికి సహకరించాలని కోరారు. అలాగే గోదావరి నది వద్ద మరో నూతన సులబ్ టాయిలెట్ కాంప్లెక్స్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న వెజ్ అండ్ నాన్-వెజ్ మార్కెట్‌లో కూడా ప్రజల సౌకర్యార్థం ఒక మోడల్ సులబ్ టాయిలెట్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సహకారంతో మంథని పట్టణం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోందని,మంథని మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు పోతరబోయిన శ్రీలత, లైశెట్టి రజిత,వేముల లక్ష్మి,యెల్లంకి వంశీధర్, ప్రజాప్రతినిధులు, అధికారులు, మార్కెట్ వ్యాపారులు,స్థానిక ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్లలో పురాతన రహదారి కబ్జాపై ఆర్డీవో జీవాకర్ రెడ్డికి పిర్యాదు చేసిన డా. పేట భాస్కర్



కోరుట్ల జూన్ 22 (మనం న్యూస్) : కోరుట్లలోని పురాతన రోడ్డు ( పాత గుంలాపూర్ రోడ్డు) సాయిబాబా దేవాలయం వెనుక ఒర్రె కాలువను అనుకొని వున్న పాత హద్ది రాస్తా ప్రస్తుతం మారేమ్మ దేవాలయం రోడ్డును సర్వే నెంబర్ 742 కు చెందిన చింత వెంకట నర్సయ్య కుమారులు ప్రభుత్వ ఉద్యోగులు అయి ఉండి ప్రభుత్వ రోడ్డును చదును చేసి దానిలో కందకాలు తవ్వి ప్లాట్లుగా మార్చి అమ్మకానికి పెడుతున్నారని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ఆరోపిస్తూ సోమవారం ప్రజావాణిలో మాదిగ కుల సంఘం అధ్యక్షుడు శనిగారపు రాజేష్ తో కలిసి కోరుట్ల రెవెన్యూ డివిజన్ అధికారి జీవాకర్ రెడ్డికి పిర్యాదు చేశారు. పట్టణంలోని అంబేద్కర్ రోడ్ నుండి వాగు మీదిగా మహాలక్ష్మి దేవాలయం, మడేలయ్య, పెద్దమ్మ, మారేమ్మ దేవాలయాలకు వెళ్లే భక్తులతో పాటు రైతులు వాడుకునే రోడ్డును ఇష్టం వచ్చినట్టు రియల్టర్లతో కుమ్మక్కై ప్రభుత్వ ఉద్యోగులే ఈ తతంగం చేయడం రహదారి కబ్జాకు పాల్పడడం దుర్మార్గపు చర్యగా పిర్యాదు లో పేర్కొన్నారు. ఈసందర్భంగా స్పందించిన ఆర్డీవో జీవాకర్ రెడ్డి రహదారి కబ్జా చేస్తున్న వారిపై విచారణ జరిపి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, అనవాయితీగా ప్రస్తుతం మహాలక్ష్మి,పెద్దమ్మ, మారేమ్మ బోనాలు తీసే భక్తులకు ఇబ్బందులకు గురి కాకుండా వెంటనే రహదారి సర్వే చేయించి హద్దులు ఏర్పాటు చేయించాలని కోరుట్ల తహశీల్దార్ కు ఆదేశాలు జారీ చేశారు.

# రైతులకు వరం.. నెన్నెల మండలంలో ఎనిమిది రోజుల విత్తన మేళాలు



నెన్నెల, జూన్ 22 (మనం న్యూస్) :వానాకాలం సాగు సీజన్ సమీపిస్తున్న నేపథ్యంలో రైతులకు నాణ్యమైన వరి విత్తనాలను అందుబాటులోకి తీసుకురావడానికి నెన్నెల మండలంలో ప్రత్యేక విత్తన మేళాలను నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి సృజన తెలిపారు. రైతులు సరైన విత్తన రకాలను ఎంపిక చేసుకుని అధిక దిగుబడులు సాధించేందుకు ఈ మేళాలు ఎంతో ఉపయోగపడనున్నాయని ఆమె పేర్కొన్నారు. జూన్ 23 నుంచి 30వ తేదీ వరకు నెన్నెల, జోగాపూర్, చిత్తాపూర్ రైతు వేదికల్లో వరుసగా ఎనిమిది రోజుల పాటు విత్తన మేళాలు నిర్వహించనున్నారు. ఈ మేళాల్లో ప్రభుత్వం బోనస్‌కు ఎంపిక చేసిన ప్రముఖ వరి రకాలైన ఆర్‌ఎన్‌ఆర్--15048, బీపీటీ--5204, కేఎన్‌ఎమ్--1638, హెచ్‌ఎమ్‌టీ సోనా, జై శ్రీరామ్, డబ్ల్యూజీఎల్--44, కేఎన్‌ఎమ్--7715 విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచనున్నారు. విత్తన కంపెనీలు, డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు, ప్రభుత్వ అనుబంధ సంస్థలతో ఒప్పందం కుదుర్చుకున్న ప్రతినిధులు ఈ మేళాల్లో పాల్గొని రైతులకు అవసరమైన సమాచారాన్ని అందించనున్నారు. అలాగే విత్తనాల ఎంపిక, సాగుకు అనువైన కాలం, దిగుబడి సామర్థ్యం, వ్యాధి నిరోధకత, మార్కెట్ అవకాశాలు తదితర అంశాలపై వ్యవసాయ శాఖ అధికారులు, విత్తన సంస్థల నిపుణులు రైతులకు అవగాహన కల్పించనున్నారు. రైతులు తమ భూమి స్వభావం, నీటి లభ్యత, మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా సరైన విత్తన రకాలను ఎంపిక చేసుకునేందుకు ఈ మేళాలు ఒక మంచి వేదికగా నిలవనున్నాయని అధికారులు తెలిపారు. మండలంలోని రైతులందరూ తమకు సమీపంలోని రైతు వేదికలో నిర్వహించే విత్తన మేళాలకు హాజరై బోనస్ విత్తనాలపై పూర్తి సమాచారం తెలుసుకుని, అవసరమైన విత్తనాలను సకాలంలో పొందాలని వ్యవసాయ శాఖ సూచించింది. రైతుల ఆదాయం పెరగడంతో పాటు అధిక దిగుబడుల సాధనకు ఈ విత్తన మేళాలు దోహదపడతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# నిర్మాణం పై నిర్లక్షమేలా...



కాసిపేట, జూన్ 21(మనంన్యూస్) రోడ్డు పై నిరసన వ్యక్తం చెసిన, రాక పోకలను అడ్డుకుని ఆందోళనలు చేసిన, నాయకులకు, అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినా... రోడ్డు నిర్మాణం పై నిర్లక్షమేలా... అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కాసిపేట మండల కేంద్రం లోని రోడ్డు దుస్థితి పై స్థానికులు మండిపడుతున్నారు. రోడ్డు పై బీటీ పోయి, పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి రాకపోకలకు యిబ్బబందిగా మారిందని, తేలిక పాటి వానకు గుంతల్లో నీరు నిలిచి ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలబారిన పడుతున్నారని, అరకిలో మీటరు దూరం కూడా ఉండని ఈ రోడ్డు నిర్మాణం చేపట్టి రోడ్డు ఇరువైపులా వున్న నివాసాల ప్రజల,రాకపోకల యిబ్బందులు తొలగించాలని అనేక రూపాల్లో అధికారులు, నాయకులకు తెలిసేలా చేసిన, రోడ్డు నిర్మాణం విషయమై స్పందించడం లేదని స్థానికులు అంటున్నారు. ప్రజల సమస్యలు పట్టించుకోని అధికారులు, నాయకుల విధానం పై వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రోడ్డు మరమ్మత్తులు, నిర్మాణం విషయమై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ప్రాథమిక పాఠశాలలో అక్షరాభ్యాసం

రాయికల్, జూన్ 22(మనం న్యూస్) : రాయికల్ మండలం లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కొత్తపేటలో నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు, గ్రామ సర్పంచ్ మీనుగు రాజగంగు , ఉప సర్పంచ్ తునికి రంజిత్ కుమార్, నాయకులు మీనుగు రాజయ్య ,ప్రధానోపాధ్యాయులు శ్రవణ్ కుమార్,ఉపాధ్యాయులు హరిప్రసాద్, స్రవంతి ,రాము మరియు తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.



## నేటి నుంచి ఈ నెల 30 వరకు రైతు వేదికల్లోవిత్తన మేళా

బెల్లంపల్లి, జూన్ 22,(మనం న్యూస్) : బెల్లంపల్లి వ్యవసాయ డివిజన్ పరిధిలోని రైతు వేదికల్లో,కన్నాల ,గురిజాల రైతు వేదికలలో విత్తన మేళా నేటి నుంచి ఈ నెల 30తేదీ వరకు ఉదయం 9 గంటల నుండిప్రారంభమవుతాయని డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు వి రాజనరేందర్ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ మేళా లో విత్తన డీలర్లు,విత్తన కంపెనీ ల స్టాల్స్ పెట్టడం జరుగుతుందని,వివిధ రకాల విత్తనాలను అందుబాటులో ఉంచుతారని ఆయన తెలిపారు. ఈ వానాకాలం వరి పంట వేసే రైతులు ప్రభుత్వం సూచించిన 7 రకాల వరి హెచ్ ఎం టీ సోనా, బీపీటీ 5204, ఆర్ ఎన్ ఆర్ 15048,జైశ్రీరామ్,కూనరం7715, కే ఎన్ ఎం 1638, డబ్ల్యు జీ ఎల్ 44 మాత్రమే సాగుచేయాలనిఆయన కోరారు.అట్టి విత్తనాలను రైతువేదిక ల్లో అందుబాటులో ఉంటాయని,ప్రభుత్వం వాటిని మాత్రమే కొనుగోలు చేస్తుందన్నారు .బోనస్ క్వింటా500రూపాయలు ఇస్తుందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవా లని ఆయన పేర్కొన్నారు.రైతులు తీసుకురావాల్సినడాక్యుమెంట్స్ పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ జెరాక్స్ కాపీలు తమ వెంట తెచ్చుకోవాలని రైతులను కోరారు.

## లయన్స్ క్లబ్ ఐలాపూర్ అధ్యక్షులుగా దీకొండ రాజనర్సయ్య గౌడ్



కోరుట్ల, రూరల్ జూన్ 22 (మనం న్యూస్) : అయిలాపూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా దీకొండ రాజనర్సయ్య గౌడ్'ను లయన్స్ క్లబ్ ప్రతినిధులు నియమించగా కార్యవర్గం సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షులుగా దీకొండ రాజనర్సయ్య గౌడ్, కార్యదర్శిగా మాసుల అశోక్, కోశాధికారిగా బండారి శశికిరణ్ ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షులుగా ఎన్నికైన రాజనర్సయ్య గౌడ్ గతంలో అయిలాపూర్ లయన్స్ క్లబ్ కార్యదర్శిగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు..ఈసందర్భంగా నూతన కార్యవర్గంను పలువురు అభినందించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు అల్లాడి ప్రవీణ్ కుమార్, ఆడెపు మధు, నగునూరి గంగాధర్ గౌడ్, పోతాని ప్రవీణ్ కుమార్, బొల్లాపల్లి రాజలింగం గౌడ్, నాగచంద్ర ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన సౌకర్యాలే లక్ష్యం

సుల్తానాబాద్,జూన్ 22 (మనం న్యూస్) : సుల్తానాబాద్ పట్టణంలోని 7వ వార్డులో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వార్డ్ కౌన్సిలర్ ఉట్ల వరప్రదీప్ తెలిపారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు సహాయ సహకారాలతో, మున్సిపల్ చైర్మన్ బిరుదు కృష్ణ, కమిషనర్ రమేష్ ఆదేశాల మేరకు వార్డులో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు.వార్డులో విద్యుత్ స్తంభాల ఏర్పాటు, కొత్త విద్యుత్ మీటర్ల కనెక్షన్లు, ప్రజల తాగునీటి అవసరాల కోసం నల్లా కనెక్షన్ల ఏర్పాటును పూర్తి చేసినట్లు తెలిపారు. గతంలో అభివృద్ధికి నోచుకోని ప్రాంతాల్లో ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తోందన్నారు.ఎమ్మెల్యే విజయరమణారావు సహకారంతో వార్డులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అవసరమైన సౌకర్యాలను అందించేందుకు కట్టుబడి ఉన్నామని ఉట్ల వరప్రదీప్ తెలిపారు. వార్డు ప్రజలు అభివృద్ధి పనుల పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఏ ఈ ఈశ్వర్ కి స్థానిక కౌన్సిలర్ వరాప్రదీప్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



దండేపల్లి జూన్ 22 (మనం న్యూస్) : ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఇటు రైతులను అటు ప్రజలను మోసం చేస్తూ మోసకారి హామీలతో పబ్బం గడుపుతుందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ రావు ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇచ్చిన మోసపూరిత హామీలు అధికారంలోకి వచ్చాక చేసే పనులకు సంబంధం లేదని విమర్శించారు. గతంలో రేవంత్ రెడ్డి వడ్లు మొక్కజొన్న పంటలను కేంద్ర ప్రభుత్వం కోరాలని అన్నారని ప్రస్తుత పరిస్థితి దానికి విరుద్ధంగా ఉందని వరి పంట కొనుగోలులో రైతులను తీవ్రంగా ఇబ్బంది పెట్టిందని అన్నారు. రైతుబంధు కూడా రైతులకు ఇవ్వడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరోగ్యల పథకంలో ఒకటి కూడా అమలు కావడం లేదని ఎద్దేవా చేశారు. ఆంధ్ర పాలకుల చేతుల్లో తెలంగాణ ఎలా అయితే మోసపోయిందో ఇప్పుడు అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో కూడా తెలంగాణ ప్రజలు మోసపోతున్నారని అన్నారు. ఎరువులు, నీళ్లు, కరెంటు కోసం రైతులు ఇబ్బంది పడే పరిస్థితి వచ్చిందని రైతు పండించే పంటలు అమ్ముకోవడానికి కూడా నానా కష్టాలు పడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. టిఆర్ఎస్ పాలనలో రాజు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతును వెన్నుపోటు పొడుస్తుందని విమర్శించారు. అన్ని హామీలు అమలు చేశామని చెప్పుకునే కాంగ్రెస్ ఒక హామీని కూడా అమలు చేయలేదని ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ప్రజలు అంత గమనిస్తున్నారని రాబోయే కాలంలో మళ్ళీ బిఆర్ఎస్ జెండా రాష్ట్రంలో ఖాయమని అన్నారు. మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు హయంలో చేసిన పనులను తాను చేశానని చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. స్థానిక నాయకులు రైస్ మిల్లర్లతో కుమ్మక్కై రైతులను తీవ్ర ఇబ్బందులు గురిచేసారని ఆరోపించారు. ధాన్యం కొనుగోలులో ప్రతి బస్తాకు మూడు నుండి ఐదు కిలోల వరకు కటింగ్ చేసి రైతులకు ద్రోహం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లారీలలో వడ్లు ఎక్కించాలన్న లంచం వడ్లు దించాలన్న లంచం ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో కూడా కొందరు నాయకులు పేదల నుండి డబ్బులు వసూలు చేస్తూ పేద ప్రజలను ఇబ్బందులు గురిచేస్తున్నారని అన్నారు. నాసిరికమైన నిర్మాణాలు చేపడుతూ ప్రజల జీవితాలతో చెలగాడాలాడుతున్నారని మండిపడ్డారు. జిల్లాలో పాత్రికేయులకు కూడా స్వేచ్ఛ లేకుండా పోయిందని ఆరోపించారు. ప్రజలు అంత గమనిస్తున్నారని కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు హయాంలోని నియోజకవర్గ పూర్తిస్థాయి అభివృద్ధి సాధించిందని అన్నారు. రాబోయే ఖరీఫ్ పంటను దృష్టిలో పెట్టుకొని రైతులకు యూరియా, సాగునీరు, విద్యుత్ ఇబ్బందులు లేకుండా చూడాలని పండించిన పంటను సకాలంలో కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు చుంచు శ్రీనివాస్, పాసర్తి అనిల్, గొల్ల రాజమల్లు, బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం




గోదావరిఖని, జూన్ 22 (మనం న్యూస్): భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మూడు పర్యాయాల (12 సంవత్సరాలు) సుపరిపాలన సందర్భంగా, దేశ ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాల ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయడమే లక్ష్యంగా జనగామ మండలంలో ఒక కార్యక్రమం నిర్వహించారు. బిజెపి పార్టీ రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్, రాష్ట్ర ఓబిసి మోర్చ ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి సూచనల మేరకు, జనగామ మండల పరిధిలోని 7వ డివిజన్ పవర్ హౌస్ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపిపిఎస్) లో చిన్నారులకు నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గుండబోయిన భూమయ్య మాట్లాడుతూ... ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని అన్నారు. పిఎం కిసాన్ యోజన, పిఎం ఆవాస్ యోజన, జనధన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన, అయుష్మాన్ భారత్, స్వచ్ఛ భారత్ వంటి పథకాలు సామాన్య ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచాయని తెలిపారు. అలాగే ఉచిత రేషన్ బియ్యం పంపిణీ, వందే భారత్ రైలు సేవలు వంటి కార్యక్రమాలు దేశ అభివృద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుండబోయిన భూమయ్య, సీనియర్ నాయకులు తడగొండ నర్సయ్య, భూమయ్య, బండారి శ్యామ్, బియ్యల మహేందర్, కొట్టే నరేష్, జక్కన బాలు, శిలారపు కల్యాణ్, పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలల పైన చర్యలు తీసుకోవాలి



జమ్మికుంట, జూన్ 22 (మనం న్యూస్): జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రైవేట్ పాఠశాలలు జీవో నెంబర్ 42కి విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తూ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి వారి ఇష్టా రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని ఆల్ ఇండియా స్టూడెంట్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్ ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం మండల విద్యాధికారికి వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేడు ప్రైవేట్ పాఠశాలలో ఐఐటి మెడికల్ ఫౌండేషన్ కర్క్యులం ఆక్టివిటీస్ పేరిట విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ వారి రక్తాన్ని జలగల పిలుస్తున్నారని మండిపడ్డారు. అధిక ఫీజుల దోపిడీ మీద ఉన్న ఆలోచన విద్యార్థుల భవిష్యత్తు మీద లేకుండా పోయిందని, విద్యదానం చేయాల్సిన విద్యా సంస్థలు విద్యార్థుల పాలిట శాపంగా మారి వేలాది రూపాయల ఫీజులను దండుకుంటున్నారని అన్నారు. నేడు ప్రైవేట్ విద్యా సంస్థలకు డబ్బుల మీద ఉన్న వ్యామోహం విద్యార్థుల భవిష్యత్తు మీద లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధిక ఫీజుల దోపిడీ మీద ఉన్న ఆలోచన విద్యార్థులు భవిష్యత్తు మీద ఉంటే బాగుంటుందని, విద్యార్థుల భవిష్యత్తును ఆలోచించకుండా అధిక ఫీజుల దోపిడికి పాల్పడుతున్న పలు ప్రైవేట్ పాఠశాల పైన ఎంక్వయిరీ చేసి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల అధ్యక్షుడు గడ్డం సత్య విష్ణు, వరుణ్, కర్మల, సాయిచరణ్, సాయికుమార్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## విప్లవ కవి అలిశెట్టి ప్రభాకర్ మెమోరియల్ అవార్డు అందుకున్న ప్రముఖ వాగ్గేయకారుడు రామంచ భరత్




ఇల్లందకుంట, జూన్ 22 (మనం న్యూస్): విప్లవ కవి అలిశెట్టి ప్రభాకర్ మెమోరియల్ అవార్డును ఇల్లందకుంట మండలం కనగర్తి గ్రామానికి చెందిన ప్రముఖ వాగ్గేయకారుడు రామంచ భరత్ అందుకున్నారు. ప్రపంచ సంగీత దినోత్సవం సందర్భంగా ప్రవీణ్ సల్వాజీ గ్రూప్ వారి ఆధ్వర్యంలో కరీంనగర్ కళాభారతి లో నిర్వహించిన వరల్డ్ మ్యూజిక్ డే సెలబ్రేషన్స్ కార్యక్రమంలో ప్రముఖ విప్లవ కవి అలిశెట్టి ప్రభాకర్ మెమోరియల్ అవార్డును, కళా రంగంలో అనేక సామాజిక సాంస్కృతిక విప్లవోద్యమాల్లో తన రచనలతో తన మధురమైన గానంతో సుదీర్ఘంగా 30 సంవత్సరాలుగా ప్రజలను చైతన్యవైపు నడిపిస్తూ, తెలంగాణ ఉద్యమంలో కాలికి గజ్జ కట్టి గోసి గొంగడేసి పల్లె పల్లె తిరిగి లక్షలాది కోట్లాది మంది ప్రజలను యుద్ధం వైపు నడిపించి రాష్ట్రం సిద్ధించే వరకు అలుపెరుగని పోరాటం చేసి, కళా రంగంలో అశేషమైన కృషి చేసినందుకు గాను ప్రముఖ వాగ్గేయకారుడు రామంచ భరత్ కు నిర్వాహకులు ఈ అవార్డును అందజేశారు. సకల కలల సాంస్కృతిక సంఘం, ప్రవీణ్ శివాజీ గ్రూప్ ఆధ్వర్యంలో ప్రముఖ సినీ గేయ రచయిత వరంగల్ శ్రీనివాస్, వాగ్గేయకరుడు తెల్లం మురళీ మధు, మ్యూజిక్ డైరెక్టర్ జి యల్ నాందేవ్ నిర్వాహకులు ప్రవీణ్ సల్వాజి ల చేతుల మీదుగా విప్లవ కవి అలిశెట్టి ప్రభాకర్ మెమోరియల్ అవార్డును అందుకున్నందుకు గర్వకారణంగా ఉందని ఈ అవార్డును తనకు అందించిన సకల కలల సాంస్కృతిక సంఘం, ప్రవీణ్ సల్వాజీ గ్రూపు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు అవార్డు గ్రహీత రామంచ భరత్ తెలిపారు.

## మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి



భీమారం జూన్ 22 (మనం న్యూస్)మండల కేంద్రములోని, జిల్లా పరిషత్ సెకండరి పాఠశాల ప్రాంగణంలో, సోమవారం భీమారం ఎస్ ఐ ఏ. రాజేందర్ రామగుండం కమిషనర్ ఆదేశాల మేరకు పాఠశాలలో,ఏర్పాటు చేసిన మత్తు పదార్థాల అవగాహన సదస్సులో, మాట్లాడుతూ.ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని, తల్లిదండ్రులు తమ పిల్లలపై ఎన్నో ఆశలు పెట్టుకొని చదివిస్తారని వారి ఆశయాలకు అనుగుణంగా చదివి ప్రయోజకులు కావాలని, వారు కన్న కలలు సాకారం చేయాలనీ,మత్తు పదార్థాల వాడకం వల్ల సంఘ విద్రోహ చర్యలకు పాల్పడే అవకాశం ఉంటుందని, ప్రతి విద్యార్థి తమ జీవితంలో ఒక గొప్ప ఆశయాన్ని ఏర్పాటు చేసుకొని దానికి అనుగుణంగా చదవాలని సూచించారు. విద్యార్థులు చదువుపై ఏకాగ్రత పెంచుకోవాలని అన్నారు. విద్యార్థులు చదువుకునే పాఠశాల పరిసర ప్రాంతాల్లో మత్తు పదార్థాలు వాడకం కనిపిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని అన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండి చదువుకు దగ్గరగా ఉంటే వృద్ధిలోకి వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో, ఏ ఎస్ ఐ వెంకయ్య,కానిస్టేబుల్ లు అశోక్, సమ్మయ్య, ఎమ్ ఈ ఓ శ్రీనివాస్, పాఠశాల సిబ్బంది. పోలీస్ సిబ్బంది తో, పాటు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

## పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో తొలిసారిగా లేజర్ పద్ధతిలో అర్శమొలల శస్త్రచికిత్సలు

పెద్దపల్లి, జూన్ 22 (మనం ప్రతినిధి) పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అర్శమొలల (పైల్స్) చికిత్సలో మరో ముందడుగు పడింది. ఈ రోజు ఆసుపత్రిలో తొలిసారిగా లేజర్ పద్ధతి ద్వారా అర్శమొలల శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించబడింది. ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ పైల్స్ ఆపరేషన్లు ఇప్పటికే నిర్వహించబడుతున్నప్పటికీ, లేజర్ విధానంలో శస్త్రచికిత్స చేపట్టడం ఇదే మొదటిసారి కావడం విశేషం. ఈ ఆధునిక చికిత్సా విధానంలో కోతలు, కుట్లు అవసరం లేకపోవడంతో పాటు నొప్పి కూడా తక్కువగా ఉంటుంది. శస్త్రచికిత్స అనంతరం రోగులు తక్కువ సమయంలోనే కోలుకొని, రెండు రోజుల వ్యవధిలో తమ సాధారణ కార్యకలాపాలను నిర్వహించగలుగుతారు. ఇలాంటి లేజర్ శస్త్రచికిత్సలు సాధారణంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో మాత్రమే అందుబాటులో ఉండగా, ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ సేవలను అందించడం అరుదైన విషయమని వైద్యులు పేర్కొన్నారు. ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి నిరంతరం అభివృద్ధి చెందుతోందని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ మాట్లాడుతూ, ఆసుపత్రిలో ఈ స్థాయి వైద్య సదుపాయాలు అందుబాటులోకి రావడానికి కృషి చేసిన ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు కి, అలాగే జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష, ఐఏఎస్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అదేవిధంగా, పెద్దపల్లి జిల్లా ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న ఆధునిక వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి..!




గంగాధర, జూన్ 22, ( మనం న్యూస్ ) : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయి లాంటి మాదక ద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని గంగాధర ఎస్ ఐ. బి. వంశీకృష్ణ తెలిపారు. సోమవారం గంగాధర మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ జ్యోతిబా పూలే బాలుర పాఠశాలలో మాదక ద్రవ్యాల నిర్మూలన, యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేసే ప్రమాదకరమైన వ్యసనమని, విద్యార్థులు వాటికి దూరంగా ఉండి విద్య, క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు. డ్రగ్స్ వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక దుష్పరిణామాలను వివరించి, మాదక ద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అలాగే విద్యార్థులకు యాంటీ డ్రగ్స్ అవగాహన, స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా సామాజిక బాధ్యత, చట్టపరమైన పరిణామాలపై అవగాహన కల్పించి, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దమ్మని రాము, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

గంగాధర, జూన్ 22, ( మనం న్యూస్ ) : గంగాధర మండలం ర్యాలపల్లి గ్రామానికి చెందిన ఆరేపల్లి హన్మయ్య 80 అనే వ్యక్తి విద్యుత్ షాక్ తో మరణించినట్లు ఎస్సై బి. వంశీకృష్ణ తెలిపారు. ఎస్సై వివరాల ప్రకారం ఆదివారం సాయంత్రం వీచిన గాలి దుమారంతో కూడిన వర్షానికి రోడ్డు ప్రక్కనే ఉన్న విద్యుత్ పోల్ రోడ్డు మీద పడగా అటు నుండి మోపెడ్ బండి మీద వెళ్తున్న వ్యక్తి అదుపు తప్పి కింద పడటంతో విద్యుత్ పోల్ యొక్క కరెంటు వైర్లు తగిలి విద్యుత్ షాక్ కు గురై మరణించాడని, ఈ సంఘటనపై మృతుని కొడుకు బాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై. వంశీకృష్ణ తెలిపారు.

# నాణ్యమైన విత్తనం... అధిక దిగుబడికి తొలి అడుగు

## -తాండూర్ మండల రైతుల కోసం ప్రత్యేక విత్తన మేళాలు



తాండూర్ జూన్ 22 (మనం న్యూస్) : వ్యవసాయమే దేశానికి వెన్నెముక... రైతే అన్నదాత. రైతు శ్రమకు తగిన ఫలితం రావాలంటే నాణ్యమైన విత్తనాల ఎంపిక అత్యంత కీలకం. ఈ నేపథ్యంలో రానున్న వానాకాలం సాగు సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని తాండూర్ మండలంలోని రైతులకు ఉత్తమ నాణ్యత గల విత్తనాలను అందుబాటులో ఉంచేందుకు ప్రత్యేక విత్తన మేళాలు నిర్వహించబడుతున్నాయని మండల వ్యవసాయ శాఖ అధికారిని కే సుష్మ సోమవారం తెలిపారు , ఈ విత్తన మేళాలు జూన్ 23 నుండి 30 వరకు ఎనిమిది రోజులపాటు కిష్టంపేట, కొత్తపల్లె మరియు రేచిని రైతు వేదికలలో నిర్వహించబడనున్నాయని ప్రభుత్వం బోనస్‌కు ఎంపిక చేసిన ఆర్ ఎన్ ఆర్ -15048, బిపిటి 5204, కే ఎన్ యం 1638 , హెచ్ఎంటి, సోనా, జై శ్రీరామ్, డబ్ల్యూ జి ఎల్-44 మరియు కే ఎన్ ఎం -7715 వరి రకాల విత్తనాలతో పాటు కంది, పెసర, మినుము విత్తనాలు, నానో యూరియా, నానో డీఏపీ రైతులకు అందుబాటులో ఉంచనున్నారు. ఈ మేళాలలో విత్తన కంపెనీలు, డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు మరియు ప్రభుత్వ అనుబంధ సంస్థల ప్రతినిధులు పాల్గొని రైతులకు అవసరమైన సాంకేతిక సమాచారం అందించనున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు మరియు నిపుణులు విత్తనాల ఎంపిక, సాగు కాలం, దిగుబడి సామర్థ్యం, వ్యాధి నిరోధకత, మార్కెట్ అవకాశాలు తదితర అంశాలపై అవగాహన కల్పించనున్నారు."సరైన విత్తనం ఎంచుకుంటేనే పంటలో బంగారు భవిష్యత్తు సాధ్యం" కాబట్టి తాండూర్ మండల రైతులందరూ ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకుని అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందాలని మండల వ్యవసాయ శాఖ అధికారిని కే సుష్మ తెలిపారు.

# నేటి నుంచి రైతు వేదికల్లో రైతు విత్తన మేళ...



జమ్మికుంట, జూన్ 22 (మనం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేర ఈనెల 23 నుంచి 30 వరకు రైతు వేదికల్లో రైతు విత్తన మేళ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జమ్మికుంట మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేళాలో ప్రభుత్వం సూచించిన 7 సన్న రకాల వరి విత్తనాలు నుండి అందుబాటులో ఉన్న రకాలను రైతువేదికలో ఉంచుటకు సంబంధిత విత్తన డీలర్లను ఆదేశించడం జరిగిందన్నారు. రైతులు తమకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను ఒకే చోట కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించడమే కొరకు ఈ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రైతులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విత్తన మేళాలో పాల్గొని తమకు కావలసిన విత్తనాలను కొనుగోలు చేసుకోవాలని సూచించారు. యూరియా బుకింగ్ యాప్ లో బస్తాలను బుకింగ్ చేసుకోవడానికి సోమవారం నుండి అవకాశం కల్పించడం జరిగిందని జమ్మికుంట మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్ తెలిపారు. రైతులు గత యాసంగి లో యూరియా బుకింగ్ చేసిన మొబైల్ నెంబర్ తో యాప్ లో లాగిన్ అయ్యి, ముందుగా తన పట్టాపాస్బుక్ లో ఉన్న సాగు విస్తీర్ణంలో తను సాగు చేస్తున్న ఒక పంటను నమోదు చేయాలని అన్నారు. ఒక వేళ రైతు రెండు పంటలను సాగు చేస్తే, ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేస్తున్న పంటను నమోదు చేయాలన్నారు. కౌలు చేస్తున్న రైతులు లేదా పట్టాదారు చనిపోయిన సందర్భంలో టేనేంట్ రిజిస్ట్రేషన్ ఆప్షన్ ద్వారా పట్టాదారు యొక్క ఓటిపితో రిజిస్టర్ అయి ఒక పంట కాలానికి యూరియా బస్తాలను బుకింగ్ చేసుకునే అవకాశం ఉందన్నారు. యూరియా బస్తాల బుకింగ్ ఎవరి స్మార్ట్ ఫోన్ తో నైనా చేసుకోవచ్చుని, రైతుకు తప్పనిసరిగా స్మార్ట్ ఫోన్ అవసరం లేదని అన్నారు. యూరియా బుకింగ్ సమస్య ఉన్నప్పుడు మండలంలోని ఏ ఎరువుల దుకాణదారుల వద్దనైన బుకింగ్ సహాయం కొరకు సంప్రదించవచ్చని తెలిపారు.

# పెద్దమ్మ తల్లి ఆలయంలో ఘనంగా మైలపట్నం కార్యక్రమం



చిగురుమామిడి: జూన్ 22 (మనం న్యూస్) : మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో కోటి యాభై లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన పెద్దమ్మతల్లి దేవాలయం నూతన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు మైలపోలు కార్యక్రమాన్ని ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు చెరుకు సంజీవ్ ఆధ్వర్యంలో సోమవారం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయాన్నే మహిళలు ప్రతి గడప నుండి నీటి బిందెలతో ర్యాలీగా డప్పు చప్పుల్లు,వాయిద్యాల నడుమ ఆలయానికి రాగా భక్తుల కోలాహలంతో మైలపోలు కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయంలో కాకిపడిగల బృందం రెడ్డబోయిన గంగారం ఆధ్వర్యంలో మైలపట్నం వేసి కథ రూపంలో భక్తులకు వివరించారు. పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠకు వారం రోజుల ముందు ప్రజలంతా బాగుండాలనే ఒక ఆనవాయితీతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 24న బుధవారం పోచమ్మ బోనాలు,29న విగ్రహ ప్రతిష్ఠ, జులై 1న పెద్దమ్మ తల్లికి బోనాలు,జూలై 2న అమ్మవారికి ఒడి బియ్యం కార్యక్రమంతో శ్రీ పెద్దమ్మ తల్లి జాతర ముగుస్తుందని అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ముదిరాజ్ సంఘం నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చెరుకు సంజీవ్ కుమార్,ఉపాధ్యక్షులు పొగాకుల రమేష్,కార్యదర్శి గూడ సతీష్ కుమార్,సంఘం పెద్దమనిషి చెరుకు చిన్నసమ్మయ్య,మాజీ పెద్దమనిషి పొన్నం వెంకటరాజయ్య,కార్యవర్గ సభ్యులు చెరుకు నర్సయ్య,పొన్నం బాలయ్య,పొగాకుల శ్రీకాంత్,జెట్టి సమ్మయ్య,బొల్లి రాములు,మల్లం సదానందం,ఆలయ కమిటీ సభ్యులు పొగాకుల కనకయ్య బొల్లి పరుశురాములు,చెరుకు రాజయ్య,పొన్నం సంపత్ ,పెసరి శ్రీనివాస్ ,మల్లం సతీష్ కుమార్,మల్లం కుమారస్వామి,బొల్లి రాజయ్య,పొన్నం చిన్న మల్లయ్య,ముద్రవేణి కుమారస్వామి,చెరుకు రమేష్,పొగాకుల సదానందం సంగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కొడిమ్యాల మండల అభివృద్ధి కి 2. కోట్ల నిధుల మంజూరు



కొడిమ్యాల. జూన్ 22 (మనం న్యూస్) : జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల అభివృద్ధికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం రూ.2 కోట్ల నిధులు మంజూరు చేసిన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోగూరి నాగభూషణ్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కృతజ్ఞతగా సీఎం రేవంత్ రెడ్డి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు, పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకి మండల ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి, మల్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొడూరి రాజేష్, మండల యూత్ అధ్యక్షుడు గాజుల అజయ్ గౌడ్, చిలువేరి నారాయణ గౌడ్, గుడి మల్లికార్జున్ రెడ్డి, సురకంటి ముత్యంరెడ్డి, సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, కంబల్ల రాజమల్లు, హనుమండ్ల అజయ్ రెడ్డి, రామకిష్టపూర్ సర్పంచ్ సర్పంచ్ నేరెళ్ళ మహేష్, పర్లపల్లి ప్రసాద్, ముమ్మడి స్వామి, గణేష్ చారి, జలంధర్, నజీర్, చింటూ, సల్మాన్, ప్రసాద్, రవి, సంజీవ్, గంగయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జైపూర్ పోలీస్ స్టేషన్‌లో డీసీపీ ఆకస్మిక తనిఖీ




జైపూర్, జూన్ 22 (మనం న్యూస్): జైపూర్ పోలీస్ స్టేషన్‌ను మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్నం పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న ఆయన.. తొలుత రిసెప్షన్ కేంద్రాన్ని సందర్శించి, అక్కడ ఉన్న బాధితులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.బాధితుల నుంచి ఫిర్యాదులు అందిన వెంటనే చట్టపరిధిలో విచారణ జరిపి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఎస్ఐ భూమేష్‌ను ఆదేశించారు. అనంతరం రిసెప్షన్ రికార్డులను పరిశీలించి సిబ్బంది పనితీరును తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది వివరాలతో పాటు వారు నిర్వహిస్తున్న బాధ్యతలను, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్‌లో ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న కేసులు, నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం తీసుకుంటున్న ముందస్తు చర్యలపై ఎస్ఐతో సమీక్షించారు. ఇదే సమయంలో సిబ్బందితో ప్రత్యేకంగా మాట్లాడి, వారికి ఏవైనా శాఖాపరమైన సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకుంటూ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని డీసీపీ సూచించారు.

## హార్వెస్ట్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ



చిగురుమామిడి జూన్ 22 (మనం న్యూస్) : మండల పరిధిలోని చిన్న ములకనూరు గ్రామంలో హార్వెస్ట్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 11వ తేదీన ప్రారంభమైన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం నాలుగు నెలల పాటు జరిగింది ఈనెల 10వ తేదీన కుట్టు మిషన్ శిక్షణ కాలం పూర్తి కావడంతో సోమవారం హార్వెస్ట్ మినిస్ట్రీస్ డైరెక్టర్ రాయపాటి కాలేజ్ శిక్షణ పొందిన మహిళలకు ఉచిత కుట్టు మిషన్లతోపాటు సర్టిఫికెట్లను పదిమంది తొలి బ్యాచ్ కి అందజేశారు రెండవ బ్యాచ్ కూడా పదిమంది సభ్యులు ఎంపికైనట్లు చెప్పారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని లక్ష్యంతో ఈ శిక్షణ శిబిరం ఏర్పాటు చేసినట్లుగా పేర్కొన్నారు ఈ రోజుల్లో మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు శిక్షణ పొందిన మహిళలను అభినందించారు మహిళ సాధికారతకు నైపుణ్యం ఎంతో అవసరమని వెల్లడించారు అనంతరం గ్రామ సర్పంచ్ సాంబార్ భారతమ్మ కొమురయ్య మాట్లాడుతూ గ్రామీణ మహిళల్లో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించుటకు అలాగే స్వయం ఉపాధి దిశగా మహిళలను ప్రోత్సహించినందుకు రాయపాటికి కృతజ్ఞతలు తెలిపారు శిక్షణ పొందిన మహిళలకు అన్ని విధాలుగా సహకారంగా ఉంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఉషా రాయపాటి, డాక్టర్ ఉమా, హార్వెస్ట్ మినిస్ట్రీస్ కోఆర్డినేటర్ శ్రీధర్, పాస్టర్ కొయ్యడ ఆశీర్వాదం, గ్రామ ఉపసర్పంచ్ పైడిపల్లి వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు తదితరులు ఉన్నారు.

## రెస్టారెంట్లు, బేకరీలలో ఆకస్మిక తనిఖీలు



గోదావరిఖని, జూన్ 22 (మనం న్యూస్): పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు గోదావరిఖనిలోని 10 రెస్టారెంట్లు, బేకరీలు, స్వీట్ హౌస్, ఫుడ్ కోట్లను సంబంధిత అధికారులు సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఇటీవల ఒక రెస్టారెంట్ లో ఫుడ్ పాయిజన్ ఘటన నేపథ్యంలో బాలాజీ వికాస్ స్వీట్ హౌస్, తాజ్ ఫ్యామిలీ రెస్టారెంట్ అండ్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్, దసరా దావత్ రెస్టారెంట్, ఎస్ఏ అన్‌లిమిటెడ్ కేఫ్ అండ్ బేకర్స్, వాసంతి లైవ్ కిచెన్, ఏకే మల్టీబైట్స్ బేకర్స్, దియా ఫ్యామిలీ రెస్టారెంట్ పన్నూర్, జైకా మండీ హౌస్, బేకర్స్ డిలైట్ ది లైవ్ కేక్ షాప్, డేనియల్స్ కేక్ షాపులలో అణువణువు పరిశీలించారు. ఆహార, వ్యాపార సంస్థలలో కొన్ని రెస్టారెంట్లలో ఆహార భద్రతా నిబంధనల ఉల్లంఘనలు గుర్తించబడ్డాయని, కొన్ని రెస్టారెంట్లలో ఆహార రంగులు ఉపయోగిస్తున్నట్లు గుర్తించారు. ఎస్ఏ అన్‌లిమిటెడ్ కేఫ్ అండ్ బేకర్స్ వంటగది పూర్తిగా అనారోగ్యకరమైన, అపరిశుభ్రమైన పరిస్థితుల్లో ఉన్నట్లు గుర్తించారు. ఈ లోపాలను సరిదిద్దడానికి ఒక వారం గడువు ఇచ్చినట్లు తెలుస్తోంది. అలాగే, జైకా మండీ హౌస్‌లో లభించిన మయోనైస్ ముడి గుడ్లతో తయారు చేసిందిగా అనుమానం వ్యక్తం చేయడంతో నమూనాలను అధికారులు సేకరించారు.

## పద్మశాలి ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యం



పెద్దపల్లి,జూన్ 22(మనం ప్రతినిధి) తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఈనెల 26న హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ స్వకులశాలి సమాజ భవనంలో రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించనున్నారు. ఈ సదస్సును దిగ్విజయం చేయాలని సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఈగ వేంకటేశ్వర్లు రూపొందించిన చలో హైదరాబాద్ వాల్‌పోస్టర్లను సంఘం ప్రతినిధులు ఆవిష్కరించారు. అనంతరం పెద్దపల్లి జిల్లా టిపియుఎస్ అధ్యక్షులు కొలిపాక సారయ్య మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలతో పాటు సింగరేణి,ఎన్టీపీసీ,అల్ట్రాటెక్, ఆర్టీసీ,ఎన్పిడిసిఎల్,జాతీయ బ్యాంకులు,ఎల్ఐసి వంటి పబ్లిక్ సెక్టార్ సంస్థల్లో పనిచేస్తున్న పద్మశాలి ఉద్యోగులందరూ పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

ఈ సదస్సులో సంఘం ద్వారా చేపడుతున్న వివిధ సేవా కార్యక్రమాలపై సమీక్షించడంతో పాటు,ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై లోతుగా చర్చించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ అసోసియేట్ ప్రెసిడెంట్ గౌడ ఆంజనేయులు,ఉపాధ్యక్షులు తాటికొండ శంకర్,ప్రచార కార్యదర్శి పెండెం సత్యనారాయణ,ప్రాథమిక సభ్యులు ఆడెపు రవికుమార్,బండారి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 26న యాంటీ డ్రగ్స్ డేని విజయవంతం చేయాలి




జైపూర్, జూన్ 22 (మనం న్యూస్): క్షణికానందం కోసం మత్తు పదార్థాల వైపు ఆకర్షితులై, బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు యువతకు హితవు పలికారు. జూన్ 26న నిర్వహించనున్న 'అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా నిరోధక దినోత్సవాన్ని' విజయవంతం చేయాలని కోరుతూ.. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజాన్ని పట్టిపీడిస్తున్న మాదక ద్రవ్యాల మహమ్మారిని తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలన్నారు. చదువుకునే వయసులో క్రమశిక్షణతో మెలుగుతూ, ఉన్నత లక్ష్యాల సాధన కోసం శ్రమించాలని విద్యార్థులకు సూచించారు. యువత ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకున్నప్పుడే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మత్తు పదార్థాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికే ఈ కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై భూమేష్, ప్రధానోపాధ్యాయులు శ్యాంసుందర్, సర్పంచ్ కూన భాస్కర్, ఉప సర్పంచ్ ఇరిగిరాల శ్రావణ్, మాజీ ఎంపీటీసీ మంతెన లక్ష్మణ్, అంబల్ల రవి, అలాగే ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బూత్ లెవెల్ ఏజెంట్లకు అవగాహన సదస్సు



బెల్లంపల్లి, జూన్ 22,(మనం న్యూస్) : కాంగ్రెస్ పార్టీ బెల్లంపల్లి మండల అధ్యక్షుడు దుర్గం రాజయ్య ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బూత్ లేవల్ ఏజెంట్( బి ఎల్ ఏ) లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిసి అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి హాజరై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతారి స్వామి, సీనియర్ నాయకులు సంగతి సత్యనారాయణ, మండలంలోని కాంగ్రెస్ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జైపూర్‌లో కమ్యూనిటీ భవనానికి భూమిపూజ

జైపూర్, జూన్ 22 (మనం న్యూస్): జైపూర్ మండల కేంద్రంలో సిఎస్ఆర్ (జూ=) నిధులు రూ. 25 లక్షలతో చేపట్టనున్న నూతన కమ్యూనిటీ భవన నిర్మాణానికి సోమవారం రాష్ట్ర మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రజల సామాజిక, సాంస్కృతిక అవసరాలను తీర్చడంలో కమ్యూనిటీ భవనాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. సిఎస్ఆర్ నిధులను ఇలాంటి ప్రజా ఉపయోగ పనులకు వినియోగించడం వల్ల గ్రామాల అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. భవన నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నూతన భవనం స్థానికులకు సమావేశాలు, సామాజిక కార్యక్రమాలు, ఇతర ప్రజా అవసరాల నిర్వహణకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీ భాస్కర్, ఏసీపీ వెంకటేశ్వర్లు,సర్పంచ్ కూన భాస్కర్, ఉప సర్పంచ్ ఇరిగిరాల శ్రవణ్ కుమార్, స్థానిక నాయకులు సంపత్ రెడ్డి, మంతెన లక్ష్మణ్, అంబాల రవి, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.



## కొత్తగూడెంలో భూ నిర్వాసితుల ఇండ్ల డబ్బుల రెండవ కిస్తి కోసం సమావేశం ఏర్పాటు చేసిన సింగరేణి కమిటీ

మంథని జూన్22 (మనం న్యూస్) కొత్తగూడెం సింగరేణి ఏస్టేట్ ఆఫీస్ లో లోకదాలత్ కమిటీ జిఎం లక్ష్మిపతి గౌడ్ ఆధ్వర్యంలో సింగరేణి అధికారులు, అడ్వాకెట్,ప్రజా ప్రతినిధులు భూ నిర్వాసితులతో (లబ్ధిదారులతో) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సింగరేణి కమిటీ,సింగరేణి అడ్వాకెట్ అధికారులు, పాల్గొని కోర్టు జర్జీ మెంట్ ప్రకారం స్టచ్చర్ (ఇండ్లకు )ఇంటి స్థలనికి100 శాతం ఇవ్వాలని,కర్టు జర్జీ మెంట్ ఇవ్వగా ఇండ్లకు 15 శాతం,ఇంటి స్థలం 65 శాతం అని సింగరేణి కమిటీ సంస్థ ప్రతినిధులు తెలపగా, ఈ మీటింగ్ లో కోర్టు జర్జీమెంట్ ప్రకారం అడ్వాకెట్ నరదాసు లక్ష్మిణ్ స్టచ్చర్ (ఇండ్లకు )ఇంటి స్థలనికి 75 శాతం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ స్టేట్ జిఎమ్ లక్ష్మిపతి గౌడ్, ఫైనాన్స్ జిఎంశ్రీనివాస్, ఏ స్టేట్ అధికారులు హిర్య,కనవేన ఐలయ్య,అడ్వాకెట్ నారదసు లక్ష్మిణ్ రావు,చంద్రయ్య,లా ఆఫీసర్ వెంకట్ రావు, అశ్విని దత్. అంజయ్య,మాజీ సర్పంచ్ కనవేన శ్రీనివాస్,పెయ్యాలా గట్టయ్య, లబ్ధిదారులు సింగనవేన కుమార్,అసరి నాగరాజు,సింగనవేన మల్లేష్,కనవేన రాజు,మబ్బు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డిప్యూటీ డిఎంహెచ్ఓ



జమ్మికుంట, జూన్ 22 (మనం న్యూస్): జమ్మికుంట మండలం లోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం హుజురాబాద్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ప్రభుదాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని అన్ని రికార్డ్స్ మరియు రిజిస్టర్స్ పరిశీలించారు. ఫార్మసి గదిని పరిశీలించి, తగినన్ని మందులు అందుబాటులో ఉంచుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. రాబోయే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ముందు జాగ్రత్తగా ప్రణాళికలు తయారు చేసుకొని, వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. వైద్య సిబ్బంది అందరూ సమయ పాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రభుత్వ దావఖానాలలో ప్రసవాలు జరిగే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అన్ని జాతీయ కార్యక్రమాల పై ప్రజలకు అవగాహన కల్పించి, పి హెచ్ సి టార్గెట్స్ ను రీచ్ కావాలన్నారు. ఈ నెల ఇరవై ఎనమిది ఆదివారం జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యా ధికారిణి డాక్టర్ వరుణ, డాక్టర్ శ్రవణ్ కుమార్, హెల్త్ సూపర్ వైజర్ సదానందం, రజిత, కవిత వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మంథని ప్రభుత్వ పాఠశాల,జూనియర్ కళాశాలను సందర్శించిన విద్యాశాఖ చీఫ్ ఇంజనీర్,జాయింట్ డైరెక్టర్‌లు

మంథని జూన్22 (మనం న్యూస్) : నూతనంగా ఏర్పడుతున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్ లో మౌలిక వసతులు కల్పన కొరకై తెలంగాణ విద్యాశాఖ చీఫ్ ఇంజనీర్ షాఫీమియా,విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ ఉషారాణిలుసోమవారం మంథనిలోని ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కళాశాలను సందర్శించి పరిశీలించారు. అనంతరం స్థానిక అధికారులతో కలిసి మౌలిక వసతులు అంశాలపై చర్చించి మౌలిక వసతుల అవసరాలను పరిశీలించి సేకరించారు.



## అత్తను వేదిస్తున్న కోడళ్ళు

జగిత్యాల జూన్ 22( మనం రూరల్:) జగిత్యాల పట్టణానికి చెందిన కేసేట్టి అనసూర్య( 85)అనే వితంతు వృద్ధురాలిని, మతిస్థిమితం లేని నా అవివాహిత కూతురును పెద్ద కోడలు , చిన్న కోడలు కొట్టుతూ, చంపుతామని బెదిరిస్తున్నారని,పెద్ద కొడుకు రాజేందర్ ఎలాంటి పోషణ, వైద్య ఖర్చులు ఇవ్వడం లేదని, మరుగుదొడ్డిని, బాత్ రూమ్ ను సైతం వినియోగించుకోకుండాపపె ద్ద కోడలు తాళం వేసుకుంటున్నదని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ సాయం తో ఆర్డీవో కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కే. వసంత కు సోమవారం ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. అనంతరం ఆ వృద్ధురాలు సీనియర్ సిటిజెన్స్ కార్యాలయంలో విలేకరులకు తన గోడు ను రోదిస్తూ తెలిపింది.నా భర్త 20 ఏళ్ల కింద మరణించినాడని, మేము విద్యానగర్ లో కట్టు కున్న 6 గదుల్లో ఇద్దరు కొడుకులు పెద్ద కొడుకు రా జెందర్, చిన్న కొడుకు సంతోష్ లకు చెరి రెండు రూమ్ లు ఇచ్చి, మిగతా రెండు రూముల్లో నేను, నా వికలాంగురాలైన అవివా హిత కూతురు నివసిస్తుండగా, చిన్న కోడలు బలవంతంగా ఒక రూమ్ గుంజుకొని కిరాణం దుకాణం నడుపుతున్నదని, ఖాళీ చేయమంటే కొట్టుతూ,



వేధింపులకు గురి చేస్తూ చంపుతామని బెదిరింపులకు గురించేస్తున్నదని, పెద్ద కోడలు మరుగుదొడ్డి, బాత్ రూమ్ కు మేము వెళ్లకుండా తాళం వేసుకుంటూ తీయమంటే కొట్టుతుందని,వారిపై చర్యలు తీసుకుంటూ పెద్ద కొడుకు, చిన్న కోడలు నుంచి పోషణ, వైద్య ఖర్చుల నిమిత్తం ప్రతి నెల రూ. 10 వేలు ఇప్పించాలని ఆర్డీవో కు, జగిత్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్లకు ఫిర్యాదు చేశానని, చట్ట పరమైన న్యాయం చేయాలని ఆవేదన వ్యక్తం చేస్తు రోధించింది. వృద్ధురాలి వెంట సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు, న్యాయవాది హరి అశోక్ కుమార్, వృద్ధుల సంరక్షణ కాన్సిలియేషన్ అధికారులు పి. సి. హన్మంత్ రెడ్డి, వెల్ ముల ప్రకాష్ రావు, సీనియర్ సిటిజెన్స్ ప్రతినిధులు ఎం. డి. యాకుబ్, గౌరి శెట్టి విశ్వ నాతం తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి టన్ను బొగ్గు రవాణాలో డిజిటల్ పర్యవేక్షణ.. భద్రత పారదర్శకత సాంకేతికతలే సింగరేణి మూల సూత్రాలు

### బొగ్గు కుంభకోణం ప్రచారాల్లో నిజం లేదు

### మందమర్రి జి యం ఎన్.రాధాకృష్ణ

మందమర్రి, జూన్ 22:(మనం న్యూస్ ) సింగరేణి అత్యంత పకడ్బందీగా ప్రతి టన్ను బొగ్గు రవాణాపై పటిష్ట పర్యవేక్షణ, అత్యాధునిక, సాంకేతికతో పారదర్శకంగా రవాణా వ్యవస్థను నిర్వహిస్తుందని మందమర్రి జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ అన్నారు. సోమవారం రోజున మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో మందమర్రి ఏరియా ప్రెస్ అండ్ మీడియా పత్రిక సమావేశంలో మందమర్రి జనరల్ మేనేజర్ రాధాకృష్ణ మాట్లాడారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మైనింగ్ రంగంలో 137 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన ప్రతిష్టాత్మక సంస్థ అని దేశ ఇంధన భద్రతకు వెన్నుముకగా నిలుస్తూ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు మరియు పారిశ్రామిక వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేస్తూ జాతీయ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇటీవల సింగరేణిలో బొగ్గు మాయమైందని భారీ స్థాయిలో బొగ్గు చోరీ జరిగిందని వస్తున్న ఆరోపణలు వాస్తవ దూర అసత్య ఆరోపణలు అని, వాస్తవ దూర ప్రచారాలతో సంస్థ అభివృద్ధికి అంకిత భావంతో పనిచేస్తున్న వేలాదిమంది ఉద్యోగుల మనోధైర్యాన్ని దెబ్బ తీసే విధంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణిలో ఉత్పత్తి అయ్యే బొగ్గులో సుమారు 85 శాతం రైల్వే మార్గం ద్వారా మిగిలిన 15% రోడ్డు మార్గం ద్వారా వినియోగదారులకు సరఫరా చేయబడుతుందని అన్నారు బొగ్గు ఉత్పత్తి అయిన క్షణం నుంచి వినియోగదారుడికి చేరేవరకు ప్రతి దశలో డిజిటల్ పర్యవేక్షణ భద్రత తనిఖీలు ఆన్లైన్ రికార్డింగ్ వ్యవస్థను అమలులో ఉంటాయని ఆయన వివరించారు. హైదరాబాదులోని మార్కెట్ విభాగం ద్వారా ఎస్ ఈ పి ఆధారిత వ్యవస్థతో బొగ్గు కేటాయింపులు జరుగుతాయని ఏ వినియోగదారునికి ఏ గని నుంచి ఎంత పరిణామం లో బొగ్గు పంపించాలో ముందుగానే డిజిటల్ గా కేటాయించబడుతుందని అన్నారు. ఖాళీ వాహనం డిజిటల్ గా బరువు తూచిన దగ్గర నుండి వాహనం లోడింగ్ తర్వాత ఆర్ ఎఫ్ ఐడి ఆధార్ డబ్బు బ్యారియర్లు కలిగిన వే బ్రిడ్జిల వద్ద తూకం వేసి కంప్యూటర్ జనరేట్ చేసిన అధికారిక వేపిల్ జారీ చేసిన వాహనాన్ని విడుదల చేస్తామని వివరించారు. బయలుదేరిన వాహనానికి జిపిఎస్ జియో ఫెన్సింగ్ ఆధారిత పర్యవేక్షణ కలిగి ఉంటుందని వాహనం ఎక్కడ ఆగింది, ఎక్కడి వరకు వెళ్తుంది, వాహనం వెళ్లే మార్గాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిణ ఉంటుందన్నారు. సింగరేణి గనులు వే బ్రిడ్జిలు



సిఎస్పీలు ఎంట్రీ ఎగ్జిట్ గేట్లు రైల్వేసైడింగ్లు స్టాక్ యార్డులు వద్ద ఆర్ ఎఫ్ ఐడి ఆధారిత భూమ్ బారిడు సిసి టీవీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వందలాది సీసీటీవీలు 24 గంటలు పని చేస్తూ ప్రతి కదలికను రికార్డ్ చేస్తాయని సింగరేణిలోని అన్ని వే బ్రిడ్జ్ కోల్డ్ నెట్ డిజిటల్ వ్యవస్థకు అనుసంధానించబడ్డాయని ఆయన అన్నారు. లోడింగ్ పాయింట్ వద్ద నమోదైన బరువు అన్లోడింగ్ సమయంలో నమోదైన బరువుతో సరిపోతుందని ఏదైనా తేడా ఉంటే సంబంధిత రవాణా కాంట్రాక్టర్ వద్ద నష్టపరిహారం వసూలు చేయబడుతుందని ఆయన వివరించారు. అన్ని చెక్పోస్టుల వద్ద భౌతిక తనిఖీలు, ఎంట్రీ, ఎగ్జిట్ ద్వారాల వద్ద చెక్పోస్టుల వద్ద వాహనాల భౌతిక తనిఖీలు అలోగ్రామ్ కలిగిన అధికారిక చాలానా ద్వారా పర్యవేక్షణ జరుగుతుందని రాధాకృష్ణ అన్నారు. రైలు మార్గం ద్వారా బొగ్గు రవాణా వ్యవస్థలో ఫ్యూయల్ సప్లై అగ్రిమెంట్ ప్రకారం విద్యుత్ కేంద్రాలు మరియు ఇతర భారీ వాహనాలు సింగరేణి వివిధ సి హెచ్ పి నుంచి బొగ్గు స్వీకరిస్తారని ఆయన తెలిపారు. రైల్వే శాఖ కేటాయించిన రేకుల్లో ప్రతి వ్యాగన్కు నిర్దిష్ట పరిణామం పరిమాణంలో బొగ్గు నింపడం జరుగుతుందని ఈ ప్రక్రియ మొత్తం ఎస్ ఏ పి ఆధారంగా నిర్వహించ బడుతుందన్నారు. ఈ వివరాలు వినియోగదారునికి డిజిటల్ సమాచారం ద్వారా అందజేయబడుతుందని ఆయన వివరించారు. సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి నుంచి వినియోగదారునికి చేరేవరకు ప్రతి టన్ను బొగ్గు ఆర్ ఎఫ్ ఐ డి, సీసీటీవీ కోల్ నెట్, ఎలక్ట్రానిక్ వే బ్రిడ్జ సింగరేణి సెక్యూరిటీ ఫ్లయింగ్ స్కాడ్స్, హలో గ్రామ్ చాలానాలు, టాస్క్ ఫోర్స్ పర్యవేక్షణ వంటి బహుళ స్థాయి సాంకేతిక భద్రత వ్యవస్థల మధ్య నిర్వహించబడుతుందని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ పవర్ ప్రంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం, జి.ఎల్.ప్రసాద్, కేకే ఏజెంట్ ఖాదర్, కే కే ఓ సి ప్రాజెక్ట్ ఆఫీసర్ రాంబాబు, శాంతిగని ఏజెంట్ సంతోష్ కుమార్, ఐ ఈ డి డి జి ఎం కిరణ్ కుమార్,, బి వై పి ఎం (పర్సనల్) విజయ సందీప్, ఇంచార్జ్ క్వాలిటీ మేనేజర్ ప్రదీప్ కుమార్, సీనియర్ పిఓఆర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

## మొహరం పండుగను శాంతియుత వాతావరణంలో నిర్వహించాలి



పెద్దపల్లి, జూన్ 22 (మనం ప్రతినిధి) : మొహరం పండుగను శాంతియుత వాతావరణంలో ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ కొప్పుల వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో మొహరం పండుగ నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులు, కమిటీ సభ్యులతో అదనపు కలెక్టర్ కొప్పుల వెంకట్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కొప్పుల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మొహరం పండుగ సజావుగా జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.మొహరం పండుగ సందర్భంగా భక్తులకు అవసరమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా అవసరమైన ప్రాంతాల్లో మినీ హెల్త్ క్యాంపులను ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. మసీదులు, అశుర్ ఖానా పరిసరాల్లో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టాలని సూచించారు.పండుగ రోజుల్లో ఎటువంటి అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మొహరం పండుగ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని, అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి గంగయ్య, ఏసీపీ పెద్దపల్లి, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి పి. నరేష్ కుమార్ నాయుడు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, , మున్సిపల్ కమిషనర్లు, వెంకటేష్, రమేష్ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సింగరేణిలో ఒక్క కిలో బొగ్గు కూడా పక్కదారి పట్టదు




రామగిరి,హజూన్ 21 (మనం న్యూస్): సింగరేణిలో ఒక కిలో బొగ్గు కూడా పక్కదారి పట్టే అవకాశం లేదని, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, బహుళస్థాయి భద్రతా వ్యవస్థల మధ్య బొగ్గు రవాణా జరుగుతుందని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ స్పష్టం చేశారు.హసోమవారం నిర్వహించిన ప్రత్యేక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇటీవల సింగరేణిలో బొగ్గు చోరీలు, బొగ్గు మాయమైందన్న ఆరోపణలు వాస్తవాలకు దూరమని పేర్కొన్నారు. ఇటువంటి ఆరోపణలు సంస్థ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్న వేలాది మంది ఉద్యోగుల మనోధైర్యాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని అన్నారు.హడిజిటల్ పర్యవేక్షణలో ప్రతి టన్ను బొగ్గుహసింగరేణిలో ఉత్పత్తి అయ్యే బొగ్గులో సుమారు 85 శాతం రైల్వే మార్గం ద్వారా, మిగిలిన 15 శాతం రోడ్డు మార్గం ద్వారా వినియోగదారులకు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. బొగ్గు ఉత్పత్తి అయిన క్షణం నుంచి వినియోగదారుడి వద్దకు చేరే వరకు ప్రతి దశలో డిజిటల్ పర్యవేక్షణ, భద్రతా తనిఖీలు, ఆన్‌లైన్ రికార్డింగ్ వ్యవస్థలు అమలులో ఉన్నాయని వివరించారు. జిపిఎస్, ఆర్‌ఎఫ్ఐడి, సీసీటీవీహతో కట్టుదిట్టమైన నిఘాహరోడ్డు మార్గంలో బొగ్గు రవాణా చేసే ప్రతి వాహనానికి జిపిఎస్/ జిపిఆర్ఎస్హట్రాకింగ్ వ్యవస్థ అమలులో ఉందని, జియో ఫెన్సింగ్ సాంకేతికత ద్వారా వాహనం నిర్దేశిత మార్గం నుంచి మళ్లినా వెంటనే అధికారులకు హెచ్చరికలు చేరుతాయని తెలిపారు. గనులు, కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్లు, వెయిబ్రిడ్జిలు, రైల్వే సైడింగ్లు, స్టాక్ యార్డుల వద్దహఆర్ఎఫ్ఐడిహఆధారిత బూమ్ బ్యారియర్లు, వందలాదిహసీసీటీవీహకెమెరాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.హ కోల్‌నెట్, ఎలక్ట్రానిక్ వెయిబ్రిడ్జిలతో పారదర్శకతహసింగరేణిలోని అన్ని వెయిబ్రిడ్జిలు కోల్‌నెట్ డిజిటల్ వ్యవస్థకు అనుసంధానించబడి ఉన్నాయని, ప్రతి లారీ, ప్రతి రైల్వే వ్యాగన్ బరువు ఆన్‌లైన్‌లో నమోదు అవుతుందని తెలిపారు. లోడింగ్ సమయంలో నమోదైన బరువును, గమ్యస్థానంలో నమోదైన బరువుతో పోల్చి తేడాలు ఉంటే సంబంధిత రవాణా కాంట్రాక్టర్ల నుంచి నష్టపరిహారం వసూలు చేస్తామని చెప్పారు.హఫ్లయింగ్ స్క్వాడ్లు, చెక్‌పోస్టులతో నిరంతర పర్యవేక్షణహసింగరేణి భద్రతా సిబ్బంది, ఫ్లయింగ్ స్క్వాడ్లు, చెక్‌పోస్టులు, ఆకస్మిక తనిఖీలు, హోలోగ్రామ్ చలానాల ద్వారా రవాణా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు జీఎం తెలిపారు. బొగ్గు ఉత్పత్తి నుంచి వినియోగదారుడి వరకు ప్రతి దశహఆర్ఎఫ్ఐడి,హజిపిఎస్,హసీసీటీవీ, కోల్‌నెట్, ఎలక్ట్రానిక్ వెయిబ్రిడ్జిలు, టాస్క్‌ఫోర్స్ పర్యవేక్షణలో జరుగుతుందని పేర్కొన్నారు.హప్రతి టన్ను బొగ్గు డిజిటల్ పర్యవేక్షణలోనే ఉంటుంది. ప్రతి రవాణా భద్రతా నిఘాలోనే సాగుతుంది. పారదర్శకత, బాధ్యత, సాంకేతికతలే సింగరేణి బొగ్గు నిర్వహణకు మూల సూత్రాలుహఅని సుంకర మధుసూదన్ స్పష్టం చేశారు.హఈ కార్యక్రమంలో రామగుండం రీజియన్ నాణ్యత విభాగం జనరల్ మేనేజర్ సుజయ్ మజుందార్, అడ్రియాల ప్రాజెక్ట్ ఇన్‌చార్జ్ జనరల్ మేనేజర్ బండి సత్యనారాయణ, ఎస్వోటూజీఎం ఎం. రామ్మోహన్, పర్సనల్ విభాగాధిపతి బి. సుదర్శనం, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరుద్దీన్, ఐటీ మేనేజర్ ఆర్. రాజేశ్వరి, నాణ్యత విభాగాధిపతి ఆసిఫ్ యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివారం వచ్చిందంటే అక్రమ నిర్మా ణాలు జోరందుకుంటాయి

## అన్న మనం దినపత్రిక కథనానికి స్పందన

మెట్ పల్లి జూన్ 22 ( మనం న్యూస్ ) పట్టణంలో ఆదివారం వచ్చిందంటే అక్ర మ నిర్మాణాలు జోరందుకుంటాయి. అ న్న కథనం సోమవారం మనం దినపత్రిక జిల్లా ఎడిషన్ లో రాగా. స్పందించిన ము న్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు. నిర్మా ణాదారునికి సోమవారం నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ అధికారులు మాట్లాడుతూ పర్మిషన్ పొంద కుండా నిర్మాణాలు చేపడితే నిర్మాణదా రులపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**మనం కథనానికి స్పందన**

## చెరువులు అక్రమణలకు గురికాకుండా రక్షణ చర్యలు చేపట్టాలని ప్రజావాణిలో ఫిర్యాదు



ఇల్లందకుంట, జూన్ 22 (మనం న్యూస్): తమ గ్రామ చెరువులను అక్రమణలకు గురికాకుండా రక్షణ చర్యలు చేపట్టాలని కోరుతూ ఇల్లందకుంట మండలం లక్ష్మాజిపల్లి గ్రామ సర్పంచి, పాలకవర్గం సభ్యులు సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో లక్ష్మాజిపల్లి గ్రామంలోని కొత్త చెరువు, కలవారికుంట మరియు బుడ్లకుంట చెరువులు కబ్జాలకు గురవుతున్నాయని గ్రామ ప్రజల అభిప్రాయం మేరకు గ్రామ సర్పంచ్ ముస్కే రేణుక కుమార్ స్వామి, ఉపసర్పంచ్ కోడూరు చంద్రయ్య, వార్డు సభ్యులు వేమ సుజాత రవి, మాజీ సర్పంచ్ అంతం ఎల్లారెడ్డి, మాజీ ఎస్సారెస్పీ చైర్మన్ ఆర్. సాంబశివ రెడ్డి, లక్ష్మాజిపల్లి మత్స్యకారుల సహకార సంఘం చైర్మన్ వేమ రవి, సభ్యులు వేమ తిరుపతి, మల్లయ్య, కిన్నెర భిక్షపతి తదితరులు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు. గ్రామంలోని చెరువులు ఆక్రమణలకు గురికాకుండా రక్షణ చర్యలు చేపట్టాలని, చెరువులకు అధికారిక హద్దులు నిర్ణయించాలని, గ్రామ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని చెరువుల పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో జిల్లా జాయింట్ కలెక్టర్ ను కోరారు.

## వాసవి అమ్మవారికి సహస్ర కలశ స్థాపన ప్రత్యేక పూజలు



కోరుట్ల, జూన్: 22 (మనం న్యూస్) : జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని జవహర్ రోడ్ గల వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ పునః ప్రతిష్ఠ జరిగి సంవత్సర కాలం పూర్తయిన సందర్భంగా 22 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆర్య వైశ్య సంఘ అధ్యక్షులు పడిగేల శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమాల్లో మొదటి రోజు సహస్ర కలశ స్థాపనలో భాగంగా మహిళలు జవహర్ రోడ్ లోని ఆంజనేయ స్వామి ఆలయం నుండి ప్రత్యేకించి పూజించిన కలశాలను నెత్తిన పెట్టుకొని భక్తి శ్రద్ధలతో మేళ తాళాల మధ్య ఊరేగింపుగా వాసవి ఆలయానికి చేరుకున్నారు. అనంతరం అర్చకులు అమ్మవారికి హారతి సమర్పించారు. కార్యక్రమాల్లో భాగంగా ఆలయ అర్చకులు పాలేపు రాము శర్మ వైదిక నిర్వహణలో భాగంగా గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవచనం, కలశ స్థాపన, సహస్ర కలశ స్థాపన కార్యక్రమం ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు పడిగేల పవన్, సంఘ అధ్యక్షులు పడిగేల శ్రీనివాస్, కార్యదర్శి ఎలిమి బుచ్చన్న, కోశాధికారి చౌదరి సూర్యకాంత్, మహిళా అధ్యక్షురాలు, బూస మాధురి, మాజీ అధ్యక్షులు నీలి కాశీనాథ్, కోటగిరి ప్రసాద్, పిఆర్ఓ బట్టు హరికృష్ణ, వాసవి క్లబ్ సీనియర్ సిటిజెన్ అధ్యక్షులు కొత్త గణేష్ పాల్గొన్నారు.

## డ్రగ్స్ కి విద్యార్థులు దూరంగా ఉండాలి




రామగిరి,హజూన్ 21 (మనం న్యూస్): విద్యార్థులు డ్రగ్స్ కి దూరంగా ఉండాలని, బాగా చదువుకొని భవిష్యత్తులో గొప్ప స్థాయికి చేరుకోవాలని రామగిరి ఎస్సై తాడవేని శ్రీనివాస్ అన్నారు. సోమవారం రామగిరి పోలీస్ స్టేషన్ పరిధి బేగంపేట్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యాంటీ డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. జీవితాల్లో డ్రగ్స్ ఎలా ప్రభావితం చేస్తాయో చెప్పి వాటికి దూరంగా ఉండాలని, విద్యాసంస్థల్లో కిహఅటువంటి ప్రభావం పడకుండా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్సై తాడవేని శ్రీనివాస్ మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల విద్యార్థుల బంగారు భవిష్యత్ దెబ్బతింటుందని, కేసులతో ఇబ్బందులు పడడమే కాకుండా ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని, సమాజంలో మనకున్న సంబంధాలు మొత్తం తెగిపోతాయనిహతెలిపారు.హడ్రగ్స్ వాడకం వల్ల సమాజంలో వచ్చే దుష్పరిణామాలు,ఆరోగ్య సమస్యల గురించి విద్యార్థులకు వివరించారు. చాలామంది యువత సరదాగా మొదలుపెట్టిన ఈ అలవాటు వ్యసనంగా మారి వారి భవిష్యత్తును నాశనం చేస్తుందని కాబట్టి విద్యార్థులు అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలన్నారు.

## మేడిపల్లి రైతుల సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కరిస్తాం



రామగిరి,జూన్ 21 (మనం న్యూస్): రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని రామగిరి ఖిల్లా పరిధిలోని మేడిపల్లి రైతుల సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని మంథని ఆర్డీవో కాసబోయిన సురేష్ అన్నారు. రామగిరి మండల తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం రైతులతో ఆయన సమావేశం అయ్యారు. ఇండస్ట్రియల్ పార్క్ కింద 200 ఎకరాలు సేకరించడం దాదాపుగా పూర్తి చేయడం జరిగిందన్నారు. బావులు, ఇతర కట్టడాలకు త్వరలో నిధులు రైతుల అకౌంట్ లలో వేస్తామన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ పర్నంది సుమన్, డిప్యూటీ తహసీల్దార్ యజ్ఞంబట్ల మానస, ఆర్ఐ మహేష్, జిపిఓ పేరుక వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ విజయవంతం చేయాలి



రామగిరి,జూన్ 21 (మనం న్యూస్): తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం (టీపీయూఎస్) ఆధ్వర్యంలో జూన్ 26న శుక్రవారం ప్రభుత్వ సెలవు దినం రోజున హైదరాబాద్ లోని ఎల్బీనగర్ స్వకులశాలి సమాజ భవనంలో తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర సదస్సు నిర్వహించనున్నారు. ఈ సదస్సుకు జిల్లాలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు, సింగరేణి, ఎన్టిపిసి, అల్ట్రాటెక్, ఆర్టీసీ, ఎన్పిడిసిఎల్, అన్ని జాతీయ బ్యాంకులు, ఎల్ఐసి తదితర పబ్లిక్ సెక్టార్ సంస్థలలో పనిచేస్తున్న పద్మశాలి ఉద్యోగులందరూ అధిక సంఖ్యలో హాజరై ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని టీపీయూఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కొలిపాక సారయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు రాష్ట్ర సదస్సు కోసం అందజేసిన చలో హైదరాబాద్ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సదస్సులో టీపీయూఎస్ ద్వారా చేపడుతున్న వివిధ కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణ, పద్మశాలి ఉద్యోగుల సమస్యలు మొదలైన అంశాలను చర్చించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ అసోసియేట్ ప్రెసిడెంట్ గౌడ ఆంజనేయులు, ఉపాధ్యక్షులు తాటికొండ శంకర్, ప్రచార కార్యదర్శి పెండెం సత్యనారాయణ, ప్రాథమిక సభ్యులు ఆడెపు రవికుమార్, బండారి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు 100% ఫీజుల రాయితీ కల్పించంలి

వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు 100 % ఫీజు రాయితీ కల్పించాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ ,జర్నలిస్టుల సంక్షేమ సంఘం, ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దపెల్లి జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలందరికీ ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న వారందరికీ 100% రాయితీ కల్పించాలని, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా పనిచేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల మధ్యకు తీసుకొని వెళుతున్న జర్నలిస్టులకు ఎలాంటి జీతభత్యాలు ఉండవని, అలాంటి జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో 100% రాయితీ కల్పించాలని జిల్లా కలెక్టర్కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా అందించడం జరిగిందని, కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ జేయు స్టేట్ ఆర్గనైజర్ సెక్రెటరీ అవునూరి సంపత్ ,జెఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు వెన్నంపల్లి శ్రీనివాస్, జెఎస్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వోడ్నాల తిరుపతి,తోట సతీష్ అనిల్,సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ బోర్డు పునరుద్ధరణ, నియామక పత్రాల జారీ ఐఎన్‌టీయూసీ పోరాట ఫలితం- డా. బి. జనక్ ప్రసాద్



రామగిరి,జూన్ 21 (మనం న్యూస్): సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారంలో ఐఎన్‌టీయూసీ ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతోందని తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ డా. బి. జనక్ ప్రసాద్ అన్నారు. ఆర్జీ-3 ఏరియాలోని ఓసీపీ-2 వద్ద ఐఎన్‌టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మెడికల్ బోర్డు వ్యవస్థ పునరుద్ధరణ తో పాటు నిలిచిపోయిన నియామక పత్రాల పంపిణీ పునఃప్రారంభానికి ఐఎన్‌టీయూసీ చేసిన కృషి ఫలించిందన్నారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం, యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గాలను సాధించడంలో యూనియన్ కీలక పాత్ర పోషించిందని తెలిపారు. పిఈఆర్క్యూఎస్ రద్దు, సొంతింటి కల సాకారం చేస్తాం అని వచ్చే ఆర్థిక సంవత్సరంలో పిఈఆర్క్యూఎస్ పై విధిస్తున్న ఆదాయపు పన్ను రద్దు కోసం ఐఎన్‌టీయూసీ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. మారుపేర్ల మార్పు సమస్య పరిష్కారం కోసం యూనియన్--యాజమాన్య సంయుక్త కమిటీకి ప్రతిపాదనలు సమర్పించినట్లు వెల్లడించారు. సింగరేణి కార్మికుల సొంతింటి కలను కూడా కచ్చితంగా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు సింగరేణి కి సంబంధించిన పలు కీలక అంశాలపై మాజీ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన డా. జనక్ ప్రసాద్, ఎంఎండీఆర్ చట్టానికి మద్దతు, బొగ్గు గనుల వేలం, రాష్ట్ర ప్రభుత్వ బకాయిలు, కేసీఆర్ హామీల అమలుపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కోయగూడెం బ్లాక్-3, సత్తుపల్లి బ్లాక్-3 వంటి విలువైన బొగ్గు గనులు సింగరేణికి దక్కకుండా పోవడం వల్ల సంస్థకు భారీ నష్టం వాటిల్లిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు చారిత్రాత్మకం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డిపెండెంట్ ఉద్యోగాల వయోపరిమితిని 35 నుంచి 40 సంవత్సరాలకు పెంచడం, శాశ్వత కార్మికులకు రూ.1 కోటి ప్రమాద బీమా, కాంట్రాక్టు కార్మికులకు రూ.40 లక్షల బీమా, లాభాల వాటా, బీసీ లైజనింగ్ అధికారుల నియామకం, సోలార్--థర్మల్ విద్యుత్ ప్రాజెక్టుల విస్తరణ, హైదరాబాద్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు వంటి పలు నిర్ణయాలు అమలులోకి వచ్చాయని పేర్కొన్నారు. సింగరేణి భవిష్యత్తు పరిరక్షణ, కార్మికుల హక్కుల సాధన, సంక్షేమం కోసం ఐఎన్‌టీయూసీ నిరంతరం పోరాడుతుందని, కార్మికుల సమస్యలకు శాశ్వత పరిష్కారం ఐఎన్‌టీయూసీ ద్వారానే సాధ్యమవుతుందని డా. బి. జనక్ ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహారెడ్డి, ధర్మపురి, వైస్ ప్రెసిడెంట్ దాస్, సెక్రటరీలు గడ్డం తిరుపతి యాదవ్, రామారావు, ఉయ్యాల కుమారస్వామి, ఫిట్ సెక్రటరీలు రామిడ్ల మనోహర్, కె.ఎన్. చారి, రాజ్‌కుమార్, కేంద్ర, బ్రాంచ్, పిట్ స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం



రామగిరి,జూన్ 21 (మనం న్యూస్): లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం సెంటినరీ కాలనీలోని సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, క్లబ్ ఇన్‌స్టాలేషన్ ఆఫీసర్‌గా విచ్చేసిన జిల్లా మాజీ గవర్నర్ లయన్ డా. విజయ రేకులపల్లి నూతన పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన అధ్యక్షురాలిగా డా. శరణ్య యాదవ్, కార్యదర్శి గా కాటం సత్యం, కోశాధికారిగా టి.వి. సురేష్ బాబు, ఉపాధ్యక్షుడిగా బుద్యార్థి బుచ్చన్నతో పాటు వివిధ చైర్ పర్సన్‌లు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం డా. విజయ రేకులపల్లి మాట్లాడుతూ గత పాలకవర్గం సేవా కార్యక్రమాల్లో విశేష కృషి చేసిందని, ఒకే సంవత్సరంలో 165 సేవా కార్యక్రమాలను నిర్వహించి 7,539 మంది లబ్ధిదారులకు సేవలు అందించడం అభినందనీయమని కొనియాడారు. ఇదే సేవా స్ఫూర్తితో నూతన పాలకవర్గం మరిన్ని సామాజిక కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గత సంవత్సరంలో నేత్రదానం చేసిన 22 మంది నేత్ర దాతల కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. అలాగే 14 మంది నూతన సభ్యులను లయన్స్ క్లబ్‌లోకి ఆహ్వానించి సభ్యత్వ పత్రాలను అందజేశారు. నూతన అధ్యక్షురాలు డా. శరణ్య యాదవ్ మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకానికి క్లబ్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. గత పాలకవర్గం చూపిన సేవా మార్గంలో ముందుకు సాగుతూ, విద్య, వైద్యం, పర్యావరణం, మానవతా సేవా కార్యక్రమాలకు మరింత ప్రాధాన్యత ఇస్తూ క్లబ్‌ను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.ఎస్.టి కోఆర్డినేటర్ సాదుల వెంకటేశ్వర్లు, జిల్లా సెక్రటరీ రామకిషన్, రీజనల్ చైర్మన్ కావేటి రాజగోపాల్, జోనల్ చైర్మన్ భాస్కర్ రావు, వేల్పుల రమేష్, సెంటినరీకాలనీ లయన్స్ క్లబ్ చైర్ పర్సన్‌లు, మహిళా చైర్ పర్సన్‌లు, సభ్యులు మరియు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కొండగట్టు ఆలయంలో భక్తులపై అదనపు భారం



మల్యాల,హౌజూన్ 22,(మనం న్యూస్ ): జగిత్యాల జిల్లా, మల్యాల మండలంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో కొండపైకి వెళ్లే విషయంలో కొందరు వాహనాలకే అనుమతి ఇస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకే విధమైన వాహనాలు ఉన్నప్పటికీ కొన్నింటిని మాత్రమే కొండపైకి అనుమతించి, మరికొన్నింటిని కిందనే నిలిపివేస్తున్నారని భక్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.దీంతో చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలతో వచ్చిన భక్తులు ఇబ్బందులు పడుతున్నారని చెబుతున్నారు. అనుమతుల విషయంలో పారదర్శకత పాటించాలని, అందరికీ ఒకే విధమైన నిబంధనలు అమలు చేయాలని వారు కోరుతున్నారు. కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయానికి వచ్చే భక్తుల నుంచి కొబ్బరికాయ కొట్టేందుకు రూ.10 చొప్పున వసూలు చేస్తున్నారని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆలయానికి వచ్చే వేలాది మంది భక్తులు మొక్కులు తీర్చుకునే క్రమంలో ఈ రుసుము చెల్లించాల్సి వస్తోందని అంటున్నారు. అదేవిధంగా, ఆలయ పరిసరాల్లో ఒక లీటర్ కొబ్బరి నీటిని రూ.100కు విక్రయిస్తున్నారని భక్తులు ఆరోపిస్తున్నారు. అధిక ధరలకు విక్రయించడం వల్ల సాధారణ భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటున్నారు. ఈ అంశంపై ఆలయ అధికారులు, సంబంధిత శాఖ అధికారులు స్పందించి, కొండపైకి వాహనాల అనుమతులకు సంబంధించిన స్పష్టమైన మార్గదర్శకాలను ప్రకటించాలని భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నేడు రాష్ట్ర వ్యాప్త పాఠశాల బందుకు ఏబీవీపీ పిలుపు

బెల్లంపల్లి, జూన్ 22,(మనం న్యూస్) : అఖిలభారత విద్యా పరిషత్ ఏబీవీపీ ఆధ్వర్యంలో నేడు 23న రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల బంద్ కి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏబీవీపీ టెక్నికల్ సెల్ స్టేట్ కో కన్వీనర్ కుడికల హర్షిత్ మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ పాఠశాల పేరుతో 27 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 23 వేల ప్రభుత్వ పాఠశాలల ఎత్తివేతకు కుట్ర ఆపాలని, ప్రవేట్ కార్పొరేట్ పాఠశాల ఆర్థిక దోపిడిని అరికట్టి ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని, ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులను కల్పించాలని, గురుకుల పాఠశాలలకు పక్కా భవనాలు నిర్మించాలని, ఎన్ఈపి 2020 నీ వెంటనే అమలు చేయాలని, ప్రవేట్ స్కూల్ మేనేజ్మెంట్ల ఆధ్వర్యంలో నడుస్తున్న బుక్స్ యూనిఫామ్ విక్రయాలను నిషేధించాలని డిమాండ్ చేశారు. ఈ బందుకు అందరూ సహకరించాలని కోరారు.

# నెన్నెలో దయనీయంగా ఎంపీడీవో కార్యాలయం



నెన్నెల, జూన్ 22 (మనం న్యూస్):నెన్నెల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ భవనం ప్రమాదకర స్థితికి చేరుకుంది. కొద్దిసేపటి క్రితం కురిసిన భారీ వర్షానికి కార్యాలయ భవనం పైన ఉన్న చిన్న గోడ విరిగి మెట్లపై పడిపోయింది. భవనం పైకప్పు సరిగా లేకపోవడంతో, వర్షపు నీరు నేరుగా కార్యాలయ హాల్‌లోకి చేరుతోంది.ఈ భవనం యొక్క దుస్థితి ఇప్పుడే మొదలైంది కాదు. గత వర్షాకాలంలో కూడా ఇదే భవనం బాల్కనీ పెచ్చులు ఊడి కింద పడటంతో సిబ్బంది తీవ్ర భయాందోళనకు గురయ్యారు. భారీ వర్షం కురిసిన ప్రతిసారీ కార్యాలయంలోని అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వ కార్యాలయమే ఇలా శిథిలావస్థలో ఉండటంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి, తక్షణమే భవనాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థల్లో 50% రాయితీ కల్పించాలని వినతిపత్రం అందజేత




మెట్ పల్లి జూన్ 22 (మనం న్యూస్) జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యాసం స్థల్లో 50% రాయితీ కల్పించాలని కోరు తూ. టీయూడబ్ల్యూజే (ఐజేయు) మెట్ పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో. సోమ వారం ప్రజావాణిలో రెవెన్యూ డివిజనల్ అధికా రికి వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా అధ్యక్ష కార్యదర్శులు బూరం సం జీవ్, మహమ్మద్ అజీమ్ లు మాట్లాడు తూ. వినతి పత్రానికి రెవెన్యూ డివిజన ల్ అధికారి సానుకూలంగా స్పందించిన ట్లు వారు తెలిపారు. జర్నలిస్టుల పిల్లల కు 50 శాతం రాయితీ ఇవ్వాలని పట్ట ణంలోని ప్రైవేటు విద్యాసంస్థలను ఆదే శించాలనీ డిఈవో రాముకు వినతి పత్రా న్ని పంపించినట్లు వారు తెలిపారు.ఈ కా ర్యక్రమంలో టియుడబ్ల్యూజే ( ఐజేయు ) మెట్ పల్లి ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారు దాసం కిషన్, ఉపాధ్యక్షులు జంగం విజ య్, అఫ్రోజ్ , జిల్లా కార్యవర్గ సభ్యులు సాజిద్ పాషా, బాసెట్టి హరీష్, క్యాషియ ర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శ శికాంత్ రెడ్డి, పింజర్ శివ, ఆర్గనైజింగ్ సె క్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ స భ్యులు పొనగాని మహేందర్, కుర్ర రాజేం దర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్, ముత్యాల రమేష్ , ఓంకారి శ్రీని వాస్,బొల్లం రాజు,మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్ సభ్యులు ఆదిల్ పాషా, రమణ, ఏశమేని గణేష్, ఎండి అభిద్, శశి కుమా ర్ , అమ్ముల ప్రవీణ్ ,తదితరులు పాల్గొ న్నారు.

# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి యువత చైతన్యం కావాలి

మందమర్రి, జూన్ 22 :(మనం న్యూస్ ) డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి యువత చైతన్యవంతం కావాలని దేశ భవిష్యత్తుకు యువతే వెన్నుముకని కార్మిక,గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. సోమవారం మందమర్రి పోలీస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా డ్రగ్స్ రహిత సమాజా నిర్మాణ లక్ష్యం కొరకై జరిగిన కార్యక్రమంలో కార్మిక,గనుల శాఖ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. క్షణిక ఆనందం కోసం మత్తు పదార్థాలకు అలవాటు పడి యువత బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని యువతకు ఆయన హితవు పలికారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల సంభవించే దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన అవగాహన స్టాండ్ ను సందర్శించిన మంత్రి మాదకద్రవ్యాల నిర్మూలనకు తన మద్దతు తెలుపుతూ సెల్ఫీ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ పరస రమేష్, ఎస్ ఐ గోపతి నరేష్ తో పాటు మందమర్రి పోలీస్ సిబ్బంది పాల్గొని ప్రజలకు మార్గదర్శ్యాలు నివారణ యువత పాత్ర సమాజ బాధ్యతలపై అవగాహన కల్పించారు మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు సహకరించాలని పోలీసులు పిలుపునిచ్చారు.




# యాంటీ డ్రగ్స్ పై అవగాహన సదస్సు




శంకరపట్నం జూన్ 22:(మనం న్యూస్) : శంకరపట్నం మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్‌లో "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా సోమవారం యాంటీ డ్రగ్స్ అవేర్‌నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కె. ప్రభాకర్ మాట్లాడుతూ, మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తి, కుటుంబం, సమాజం, దేశ భవిష్యత్తుకు ఎంతో ప్రమాదకరమని అన్నారు. దేశంలోని బాలబాలికలు, యువతీ య-ువకులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండి "నషా ముక్త్ భారత్" నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులతో మత్తు పదార్థాల వినియోగాన్ని నిరాకరిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. ఎస్ఐ కట్కూరి శేఖర్ రెడ్డి విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వివిధ గ్రామాల నుంచి పాఠశాలకు వచ్చే విద్యార్థులు గంజాయి సహా అన్ని రకాల మత్తు పదార్థాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థినుల పట్ల ఎలాంటి వేధింపులు జరగకుండా ప్రతి విద్యార్థి బాధ్యతతో వ్యవహరించాలని, క్రమశిక్షణ, నిబద్ధతతో విద్యా సంవత్సరాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు. విద్యార్థుల భద్రత, సంక్షేమం కోసం పాఠశాలలో "స్నేహిత" కమిటీ, ప్రహరీ క్లబ్ కమిటీ వంటి వ్యవస్థలు పనిచేస్తున్నాయని, అవసరమైన సమయంలో వాటి సహాయాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కె. ప్రభాకర్, ఉపాధ్యాయులు రాజు, మహేందర్, సతీష్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## చిగురుమామిడి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా అందే సురేష్ నియామకం




చిగురుమామిడి: జూన్ 22 (మనం న్యూస్) : కాంగ్రెస్ పార్టీ చిగురుమామిడి మండల అధ్యక్షుడిగా ఇందుర్తి గ్రామానికి చెందిన అందే సురేష్ ను నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా అందే సురేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణతో పనిచేసే ప్రతి కార్యకర్తకు,నాయకుడికి గుర్తింపు ఉంటుందని మ-రోసారి రుజువైందన్నారు. మండల అధ్యక్షుడిగా తనను నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు, జిల్లా అధ్యక్షుడు మేడిపల్లి సత్యంకు సురేష్ ధన్యవాదాలు తెలిపారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా పనిచేస్తూనే కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తానని చెప్పారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డిని అందే సురేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్ శాలువాలు కప్పి సురేష్ కు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా ఎనిమిది సంవత్సరాల పాటు తనకు సహకరించిన కార్యకర్తలకు,నాయకులకు తిరుపతి రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిని వేణుగోపాల్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎలగందుల లక్ష్మణ్, ఠాకూర్ రానా ప్రతాప్ సింగ్,వర్కోలు సంతోష్ కుమార్,కక్కెర్ల వెంకటేశం గౌడ్,పొన్నం ప్రశాంత్, ఎనగందుల శివకుమార్,కొమ్ము సందీప్,చేన్నవేణి మల్లయ్య యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## కుందేళ్ల వెంకటి మృతి బాధాకరం

చిగురుమామిడి జూన్ 22, (మనం న్యూస్) : బొమ్మనపల్లి గ్రామానికి చెందిన కుందేల వెంకటి అనే రైతు తన వ్యవసాయం పొలం వద్ద పనిచేస్తుండగా వడదెబ్బ తగిలి మృతి చెందడం అత్యంత బాధాకరమని సిపిఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి అన్నారు. మృతుని కుటుంబాన్ని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి లక్ష్మారెడ్డి పరామర్శించారు. సోమవారం బొమ్మనపల్లి లో కుందేళ్ళ వెంకటి మృతదేహంపై లక్ష్మారెడ్డి, సిపిఐ నాయకులు ఎర్రజెండా కప్పి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కుందేల వెంకటి నిబద్ధత గల కమ్యూనిస్టు పార్టీ కార్యకర్త అని నిరంతరం పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనే వాడని, పార్టీ బలోపేతం కోసం శ్రమిస్తూ ఉండే క్రమశిక్షణకు కట్టుబడి ఉండే వ్యక్తి మృతి చెందడం చాలా బాధాకరమని,ఆయన మృతి పట్ల సిపిఐ తీవ్ర సంతాపాన్ని ప్రకటిస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ పార్టీ అండగా ఉంటుందని లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బొమ్మనపల్లి సిపిఐ గ్రామ కార్యదర్శి అందే సంపత్, ఉప సర్పంచ్ కాసర్ల హరీష్, సిపిఐ నాయకులు బండారు తిరుపతి,మొగిలి ఓదెలు, విలాసాగరం అంజయ్య,శ్రీనివాస్,వెంకటేష్, నరేష్ ,సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు.



## తమ భూమి ఆక్రమించుకొని కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం చేస్తూన్నారని ఫిర్యాద చేసిన వ్యక్తి



మెట్ పల్లి జూన్ 22( మనం న్యూస్) తమకు చెందిన సర్వే నెం బర్ 53 మూ డు గుశీటల భూమి ఆక్రమించుకొని కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం చేస్తున్నారని ఆ నిర్మా ణాన్ని ఆపించి తమకు న్యా యం చేయాలని పట్టణానికి చెందిన చిటిమెల్ల రవి ఆర్డీవోకు సోమవారం ప్రజా వాణిలో ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ. పట్టణంలోని 3వ వార్డు ఇందిరానగర్ కాల నీ సమీ పంలో రైల్వే బ్రిడ్జి దాటిన తర్వా త వేంపేట మూలమలుపు వద్ద తమకు చెందిన సర్వేనెంబర్ 53 లో గల మూడు గంటల భూమి ఆక్రమించుకొని మల్లా పూర్ మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన కట్కాశీ రాధ భర్త గంగారెడ్డి అ ను ఆమే సర్వే నెంబర్ 51 గల ఆమెకు చెందిన భూమిలో ప్రభుత్వం ద్వారా రెసి డెన్షియల్ పర్మిషన్ పొంది క మర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం చేస్తున్నదని. ఆ నిర్మా ణాన్ని ఆపించి తమకు న్యాయం చేయా లని ప్రజావాణిలో ఆర్డీవోకు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. కాగా రెసిడెన్ని యల్ పర్మిషన్ పొంది కమర్షియల్ కాంప్లె క్స్ నిర్మాణం చేస్తు, సెట్ బ్యాక్ వదల కుండా, పార్కింగ్ పర్మిషన్ లేకుండా, పా ర్కింగ్ ప్లేస్ లేదంటే సెల్లార్ నిర్మాణం చే పట్టకుండా, ఫైర్ సేఫ్టీ పర్మిషన్ పొంద కుండా. నిర్మాణం చేస్తున్న నిర్మాణదారు లపై అధికారులు ఏ చర్యలు చేపట్టకపో వడం విడ్డూరంగా ఉందని పట్టణ ప్రజ లశీటున్నారు. ఇకనైనా సంబంధిత అధి కారులు, మున్సిపల్ కమిషనర్, మున్సి పల్ చైర్మన్, స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్ట ర్ ఈ అక్రమ నిర్మాణం పై చర్యలు చేప ట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## అకాల వర్షానికి కూలిన చెట్లు తొలగింపు.. వెంటనే స్పందించిన సర్పంచ్ ఎండీ ఇబ్రహీం



నెన్నెల, జూన్ 22 (మనం న్యూస్): నెన్నెల మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం అకాల గాలి వర్షం, ఉరుములు, మెరుపులతో కూడిన వాతావరణం నెలకొంది. బలమైన ఈదురుగాలుల కారణంగా కొత్తగూడెం వెళ్లే ప్రధాన రహదారితో పాటు ఎంపీడీవో, ఎమ్మార్వో, వ్యవసాయ అధికారి (ఏఓ) కార్యాలయాల ముందు ఉన్న పలు చెట్లు విరిగి రహదారిపై పడిపోయాయి. అలాగే కొన్ని విద్యుత్ స్తంభాలు విరగడంతో పాటు విద్యుత్ తీగలు తెగిపడి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ ఎండీ ఇబ్రహీం వెంటనే స్పందించి రెండు జేసీబీలు, కటింగ్ మిషన్ల సహాయంతో గ్రామపంచాయతీ సిబ్బందిని రంగంలోకి దించారు. రహదారిపై పడిన చెట్లను తొలగించి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు. అదేవిధంగా ఇటీవల నెన్నెలలో నూతనంగా నిర్మించిన కల్వర్టు ఇరువైపులా వర్షపు నీటికి మట్టి కొట్టుకుపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని గుర్తించిన సర్పంచ్, జేసీబీ సహాయంతో కంకర పోయించి మార్గాన్ని సురక్షితంగా అందుబాటులోకి తీసుకువచ్చారు.

## సైదాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా చాడ కొండాల్ రెడ్డి నియామకం

సైదాపూర్ జూన్ 22 ( మనం న్యూస్ ) : కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా దుద్దునపల్లి గ్రామానికి చెందిన చాడ కొండల్ రెడ్డి ని నియమిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా చాడ కొండాల్ రెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి మండల కాంగ్రెస్ బాధ్యతలు అప్పగించిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ప్రభుత్వ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. నాయకులు, కార్యకర్తలందరినీ సమన్వయం చేసుకుంటూ పార్టీ అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. సైదాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా నాకు మద్దతు తెలిపిన కార్యకర్తలకు నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపిన చాడ కొండాల్ రెడ్డి తన ఎన్నికకు సహకరించిన టిపిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, హుస్నాబాద్ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా అధ్యక్షులు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మండల నాయకులు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ ప్రతినిధులు, కార్యకర్తలు తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపిన మండల పార్టీ అధ్యక్షులు చాడ కొండారెడ్డి.

